Vol. VIII

No. 5

12th July, 1974
(Friday)
21 Ashadh, 1896 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions. | 727 |
| Further Supplementaries to postponed questions Nos. 4056 and 8449-I. | 751 |
| Short Notice Question and Answer. | 758 |
| Condolence Motion: re: Demise of Sri J. Thippeswami, M. L. A. (Adopted). | 759 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1975

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker:** Sri P. Ranga Reddy

**Deputy Speaker:** Sri Syed Rahmat Ali

**Panel of Chairmen:**
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Smt. D. Indira
4. Sri M. Yellappa

**Secretary :** Sri A. Shanker Reddy,
B. A., LL. B.

**Assistant Secretaries:**
1. Sri M. Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri S. Poornananda Sastry
6. Sri K. Satyanarayana Rao
7. Sri R. N. Sarma

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
# OFFICIAL REPORT

Forty Second Day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 12th July, 1974.

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker, Sri P. Ranga Reddy, in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

Mr. Speaker :—To-day we are having many questions. Members will bear in mind the need to restrict supplimentaries. 8-30 a.m

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (గూడూరు) :—మెంబరు చనిపోయినారు.

Mr. Speaker :—Condolence motion is coming.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—మెంబరు చనిపోయిన సందర్భంగా బిజినెస్ ఆడ్జర్న్ చేయాలి. సిటింగ్ మెంబర్ చనిపోయినప్పుడు సభాకార్యక్రమం మామూలుగా జరుపుకోవడం మంచిదికాదు సభా సాంప్రదాయం కాదేమో? కండొలెన్స్ రిజల్యూషన్ పాస్‌చేసి ఆడ్జర్న్ చేయాలి.

Mr. Speaker :—Normally we take up after question hour. Immediately after the question hour, I shall call to move the condolence motion.

### Ammonium Sulphate Stocks in Cuddapah

760—

* 8438-(A) Q.—Sri M. Habibullah (Rayachoti) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government is aware of the fact that the Deputy Director of Agriculture, Cuddapah has kept 40 tonnes of Ammonium sulphate under his custody without releasing to the needy ryots for the past six months ;

* An asterisk before the name indicates correction by the Member.

(b) is there any instruction from the Government to the Deputy Director (Agl.) not to release the stocks ; and

(c) if not, the reasons for not releasing ?

The Minister for Transport (Sri J. Chokka Rao deputised for the Chief Minister ):—(a) Instructions were issued by the Director of Agriculture to the Deputy Director of Agriculture, Cuddapah to reserve 140 M. Ts of Nitrogen for meeting any emergency in the State and it was not meant for Cuddapah District alone. The quantity of 40 M. Ts of Ammonium Sulphate was part of the stocks ordered to be reserved. The stocks were, however, released to the different blocks in January, 1974.

(b) Instructions were issued to the Deputy Director of Agriculture to keep certain stocks, as indicated in answer to clause (a), as reserve for meeting any emergency.

(c) The stocks were released to different blocks in January, 1974.

శ్రీ జె. చొక్కా రావు :—(ఎ) (బి) (సి) : రాష్ట్రంలో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఎదుర్కొనే నిమిత్తం రిజర్వ్ చేయవలసిందిగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ నుంచి కడప డిప్యూటీ డైరెక్టర్ కు ఆదేశాలు యివ్వబడినాయి. ఎరువులు కేవలం కడప జిల్లాకు మాత్రమే ఉద్దేశించినవి కావు. ఈ విధంగా రిజర్వ్ కాబడ్డ ఎరువులలో 40 మెట్రిక్ టన్నుల అమ్మోనియం సల్ఫేటు భాగం వున్నది. కాని 40 మెట్రిక్ టన్నులు అమ్మోనియం సల్ఫేటు జనవరి 1974లో కడప జిల్లాలో వేరు వేరు బ్లాకులకు విడుదల చేయబడింది.

శ్రీ ఎస్ పి: నాగిరెడ్డి (మోదుకూరు) :—కడప జిల్లాలో ముఖ్యంగా కె. సి కెనాల్ ఏరియాలో ఎక్కువ భాగం సల్ఫేటు అవసరం. నేను కూడ ఆ జిల్లా కమిటిలో మెంబరుగా ఉన్నాను. పోయిన నెల 19వ తేదీన మీటింగ్ జరిగింది ఏదైనా పంపకం చేయాలని విచారిస్తే 40 టన్నులు 50 టన్నులు ఈ విధంగా చాల తక్కువ అలాట్ మెంట్ యున్నది. ఏ సమితికి పంచాలి, ఏ రైతుకు పంచాలి అని మళ్లీ పోస్ట్ పోన్ చేస్తున్నాము. ఇంతవరకు పంపకం చేయలేదు. కడప జిల్లాకు చాల అన్యాయం జరుగుతున్నది. అక్కడ కె. సి. కెనాల్, శైతేరు ప్రాజెక్టు వంటి ముఖ్యమైన ప్రాజెక్టులు ఉన్నాయి. కనుక విరివిగా సప్లయి చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె. చొక్కారావు :—ఇప్పుడు రాష్ట్రానికి వచ్చిన ఎరువులు అన్ని జిల్లాలకు ఎలాట్ చేయడం జరిగింది. వారు అక్కడ ఎక్కువ కావాలి అంటున్నారు. దానిని మేము పరిశీలిస్తాము.

Distribution of Fertilizers in Pedavura Samithi

761—

* 3452-(X) Q.—Sarvasri Nimmala Ramulu (Chalakurthi) and M. Nanadas (Sarvepalli) :—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the District Collector, Nalgonda has issued a Circular No. 8061/1973 dated 10-11-1973 in respect of the distribution of chemical fertilizers;

(b) whether it is also a fact that D D.A Nalgonda has conducted an enquiry into the complaint that the distribution of chemical fertilizers has not been done in Pedavura Samithi as per the circular issued by the District Collector and if so the action taken on the enquiry report ; and

(c) whether it is also a fact that the President of Pedavura Panchayat Samithi has given 700 bags of fertilizers (from Kisan Fertilizers shop, Miryalagudem, which belongs to his family) to the members of his family and got them sold in the black market; if so what is the action taken by the Collector against the persons responsible for the same ?

Sri J. Chokkarao (a) :—Yes, Sir.

(b) The Deputy Director of Agriculture, Nalgonda conducted an enquiry and submitted report to the Collector, Nalgonda. The following action was taken:-

(i) In letter No. A/8061/73, dated 1-2-1974 the Collector Nalgonda issued detailed instructions indicating the procedure and principles for allocation of fertilizers to the Villages.

(ii) The concerned Block Development Officer and Assistant Agricultural Officers have been transferred out of the District in March, 1974.

(iii) The Panchayat Raj Department, the Director of Agriculture and the Collector, Nalgonda have been requested to conduct detailed probe into the conduct of the officers. Their reports are awaited.

(c) The particulars of distribution made by M/s Kisan Fertilizers from 13-10-1973 to 16-3-1974 show that out of a total quantity of 759 bags issued on permits, permits issued to the relations of the President, Panchayat Samithi Pedavoora, covered a quantity of 113 bags. Out of the total quantity of 1171 bags of fertilizers distributed from free sale quota, the quantity sold by M/s Kisan Fertilisers to the relations of the President Panchayati Samithi is 110 bags. The action taken in this regards has been explained in the answer to the clause (b) .

శ్రీ జె. చొక్కారావు :—(ఎ) అవును.

(బి) నల్లగొండ అగ్రికల్చరల్ డిప్యూటీ డైరెక్టర్ విచారణ జరిపినారు. కలెక్టర్ నివేదిక పంపినారు. ఈ క్రింది చర్యలు తీసుకోబడినవి. దానికి బాధ్యులైన బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ లను, యితర జిల్లాలకు మార్చి నెలలో బదిలి చేయబడింది. పంచాయతి రాజ్ డిపార్టుమెంట్, వ్యవసాయశాఖ డైరెక్టర్. జిల్లా కలెక్టర్ లను దానికి బాధ్యులైన ఉద్యోగస్థుల నడవడిని తుణ్ణంగా విచారించవలసిందిగా ప్రభుత్వం నుంచి కోరబడినది.

ఈ నివేదికలు యింకను అందలేదు. 13-10-73వ తేదీనుంచి 16-8-74వ తేదీ లోపల కిసాన్ ఫర్టిలైజర్ కంపెని వారు పంపకం చేసిన 759 బస్తాలలో పెదవూర పంచాయతి సమితి అధ్యక్షుని బంధువులకు 113 బస్తాలు అమ్మినట్లు తెలిసినది స్వేచ్ఛా వ్యాపారం కోటా క్రింద ఈ కంపెని అమ్మిన 1171 బస్తాలలో సమితి అధ్యక్షుని బంధువులకు 110 బస్తాలు అమ్మబడినవి. ఈ విషయంలో తీసుకోబడిన చర్యలు బి క్లాజ్‌నకు యిచ్చిన సమాధానంలో తెలుపబడినవి.

శ్రీ ఎన్. రాములు :—7 మాసములు అయినది. నేటివరకు అధికారుల మీద, నేరస్థులమీద ఎలాంటి చర్య తీసుకోబడలేదు. వాళ్ళను కేవలం ట్రాన్స్‌ఫర్ చేసినంత మాత్రాన అది పనిష్‌మెంటు కాదు. తొందరగా విచారణచేయించి చర్య ఎప్పుడు తీసుకోగలుగుతారు ?

శ్రీ జె. చొక్కారావు :—కలెక్టరు విచారణ చేయిస్తున్నాడు. పూర్తి విచారణ రిపోర్టు అందలేదు. మొన్ననే ప్రభుత్వ దిక్కునుంచి వెంటనే పంపవలసిందిగా ప్రభుత్వం కలెక్టరును కోరడం జరిగింది.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :— ప్రైమఫేసి కేస్ ఉన్నదని ప్రైమరీ రిపోర్టులో కలెక్టరుగారు ఒక కన్‌క్లూజన్‌కు రావడంజరిగింది. ఆఫీసర్స్, సమితి ప్రెసిడెంట్స్ కూడ ఈ అమ్మోనియం సల్ఫేటు దుర్వినియోగం చేశారని రిపోర్టులో యివ్వడం జరిగింది. అటువంటి ఆఫీసర్‌లను సస్‌పెన్‌షన్‌లో పెట్టి ఎంక్వయిరీ చేయడం మానివేసి కేవలం ట్రాన్స్‌ఫర్ ఎందుకు చేశారు? తప్పుడు పని చేసిన సమితి ప్రెసిడెంట్ మీద ఏమి చర్య తీసుకొన్నారు ?

శ్రీ జె. చొక్కారావు :—కలెక్టరు ఎరువుల పంపకం విషయంలో జిల్లా పరిషత్ యొక్క నిర్ణయాలు తీసుకొని అన్ని పంచాయితీ సమితులకు తెలపడం జరిగింది. ఆ నిర్ణయాలు ఏ డీలర్ అయినా ఏ స్టాక్ వచ్చినా 24 గంటలలో ఆ బ్లాక్‌కు సంబంధించిన అసిస్టెంట్ డైరెక్టర్‌కు తెలపాలని డిప్యూటి డైరెక్టర్ జిల్లాకు సంబంధించిన అగ్రికల్చర్ ఆఫీసర్‌కు తెలపాలని, వచ్చిన స్టాక్ ఏ సమితికి ఎంత అనేది కేటాయించిన తరువాత అప్పుడు ఉన్నటువంటి విధానంలో 50 పర్సంట్ పర్మిట్ యిచ్చినవారికి యివ్వాలని, 50 పర్సంట్ స్వేచ్ఛగా అవసరంఉన్న రైతులకు యివ్వాలని కలెక్టరుయొక్క ఆదేశాలు. ఈ సమితులకు వచ్చిన ఎరువులు పంపిణీకి బ్లాక్ కమిటిలో పంచాయితి సమితి అధ్యక్షుడు ఉంటాడు. అతను ప్రతి గ్రామానికి యింత అని గ్రామ కమిటీలు ఏర్పాటు చేశారు నల్లగొండలో. వారు రికమెండ్ చేసిన తరువాత యివ్వాలి. కాని పంచాయితీ సమితి అధ్యక్షుడే తన చిట్స్‌మీద ఈ ఆఫీసర్లకు వ్రాశాడని యివ్వడం జరిగిందని మొదటి విచారణలోనే తేలింది. కలెక్టర్ యిన్‌స్ట్రక్షన్స్ ఉంటూ ఉండగా బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఈ చిట్స్‌మీద యిచ్చినందుకు వెంటనే అక్కడనుంచి మార్చడం జరిగింది. వచ్చిన కంప్లయింట్‌లో పంచాయితీ సమితి అధ్యక్షుడు తన బంధువులకు యిచ్చుకొన్నాడని బంధువుల ద్వారా బ్లాక్‌మార్కెట్ చేశాడని స్వేచ్ఛకు సంపాదించిన ఎరువుగాని పర్మిట్‌కు యిచ్చిన ఎరువుగాని

ఎవరెవరికి పంచబడ్డది వారి పేర్లన్నీ తీసుకోనడం జరిగింది. ఇప్పుడు నేను యిచ్చిన సమాచారంలోకూడ బంధువులకు సంబంధించి కొంతమందికి ఎంత వచ్చినదనేది తెలిపాను. దాని పూర్తి విచారణ కలెక్టరు చేస్తాడు కనుక కలెక్టరు విచారణ అయిన తరువాత దానిలో ఏమి చర్య తీసుకోవాలో తీసుకుంటాము.

శ్రీ ఎన్. రాములు :—ఈ విచారణ విజిలెన్స్ సర్కిల్ యిన్స్పెక్టరు బి.డి.ఒ. కలెక్టరుగారు జరిపినారు. వారి యొక్క వివరాలు తెలవిస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :—విజిలెన్స్ సూపరింటెండెంట్ కూడ విచారణ జరిపినారు. ఆ విచారణలో ఎలాంటి తప్పు జరగలేదని రావడం జరిగింది. డిప్యూటి డైరెక్టరు రిపోర్టు విజిలెన్స్ సూపరింటెండెంట్ దగ్గరనుంచి వచ్చిన రిపోర్ట్ జిల్లా కలెక్టరుకు పంపించి క్షుణ్ణంగా విచారించి తగిన చర్యలు తీసుకోమని కోరబడింది.

శ్రీ వంకా సత్యనారాయణ :—మేజర్ యిరిగేషన్ రెండు ఫస్ట్ రిపోర్ట్స్ అప్రూవ్ అయినాయి. అయన తన చుట్టాలకు యిచ్చినట్లుగా, చుట్టాలు బ్లాక్ మార్కెట్ చేసినట్లుగా, కమిటి పర్మిషన్ లేకుండా సమితి ప్రెసిడెంట్ ఆర్డర్ వేసినట్లుగా డిస్ట్రిక్ట్ కలెక్టరు యిచ్చిన యిన్స్ట్రక్షన్స్ అన్నిటినీ వయులేట్ చేశాడని రిపోర్ట్లో వచ్చినది. ఆ ఆఫీసర్ ఈయన కలిసి బ్లాక్లో అమ్ముకోవడం, రైతులకు యివ్వకపోవడం ప్రొసీజర్ అడాప్ట్ చేయకపోవడం గతం నుంచి ప్రాక్టీసులో యున్నది. అటువంటప్పుడు కేవలం ట్రాన్స్ఫర్ తో ఎందుకు సంతృప్తి పడ్డారు? కొల్యూడ్ అయినట్లుగా ఫస్ట్ రిపోర్ట్లో యున్నది గదా? బ్లాక్ మార్కెట్ చేసే వారి ఎడల ఎందుకు యిట్లాంటి మెత్తని దృక్పథం తీసుకొన్నారు ?

శ్రీ జె. చొక్కారావు :—బ్లాక్ మార్కెట్ తో అమ్మారని యింతవరకు రుజువు కాలేదు విచారణలో వస్తే చేస్తాం.

SUPPLY OF FERTILIZERS IN KARIMNAGAR DISTRICT

762—

*3453-(B) Q.—Sarvasri P. Janardhan Reddy (Mahaboobabad), J. Narasinga Rao (Siricilla), G. Bhoopathi (Neralla) and J. Damodara Rao (Buggaram):—Will hon. the Chief Minister be pleased to state:

(a) the quantity of pooled and non-pooled fertilizers supplied for the second crop to Karimnagar District;

(b) the quantity of Coromandal Fertilizers supplied to Karimnagar District during the month of December 1973 and January, 1974; and

(c) the reasons for allotting lesser quantities of Coromandal Fertilizers to Karimnagar District during the above period?

Sri J. Chokka Rao :—(a) The following quantities of fertili were supplied to Karimnagar District during the period August 1 to January, 1974:

| | Nitrogen in MTs. |
|---|---|
| Pool fertilisers | 443 |
| Pool (ANP 20:20) supplied by Fertiliser Corporation of India | 399 |
| Non-pool | 1675 |
| | 2517 |

(b): The following quantities of Coromandal fertilisers were suppli to Karimnagar District during the period December, 73 January '74:

| | Quantity ordered to be supplied by Coromandal Fertilisers Limited. | | Quantity suppli by Coromandal Fertilisers Limited | |
|---|---|---|---|---|
| | | | Fertiliser | |
| | N in MTs | 28:28 | 14:35:14 | N in MT |
| December 1973 | 10 | 25 | — | 7 |
| January 1974 | 10 | — | — | — |

(c) Allotment of both Pool and non-Pool fertilisers to th Districts are made in such a way that the total requirements of Nitro gen, based on the High Yielding Varieties programme, of each dis trict are met. The difficulties experienced by the manufacturers lik the non-availability of wagons, transport of fertilisers to distan places, marketing net-work etc, will also be taken into consideratio while allotting non-Pool fertilisers to the districts.

శ్రీ జె. చొక్కారావు :-(ఎ) ఆగస్టు 73 నుంచి జనవరి 74 వరకు కరీం నగర్ జిల్లాకు యీ క్రింది ఎరువుల మొత్తం సరఫరా చేయడం జరిగింది.

పూల్—443 (నత్రజని) మెట్రిక్ టన్స్.

ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి ద్వారా సరఫరా చేయ బడినవి—

పూల్—399 (నత్రజని) మెట్రిక్ టన్స్.

నాన్-పూల్—1675 (నత్రజని) మెట్రిక్ టన్స్

మొత్తం—2517 (నత్రజని) మెట్రిక్ టన్స్

(బి) డిశంబరు 1973 నుంచి జనవరి 74 వరకు కరీంనగర్ జిల్లాకు యీ క్రింది కోరమాండల్ ఎరువులు సరఫరా చేయబడినవి. ఇవి కూడా నత్రజని, మెట్రిక్ టన్నులు. డిశంబరు నెలలో ఎలాట్ చేయబడింది 10, సప్లయ్ చేసినది 7. జనవరిలో అలాట్ చేయవలసినది 10 జనవరిలో ఏ మాత్రం కూడా సరఫరా చేయబడలేదు.

(సి) అధికోత్పత్తి రకాల పథకం దృష్టిలో వుంచుకుని ఆయా జిల్లాలకు కావలసిన నత్రజని ఎరువులు రైతులకు సరిపోవునట్లు-పూల్, నాన్-పూల్ ఎరువులు-జిల్లాలకు కేటాయించడం జరిగినది. ఉత్పత్తిదారులు ఎదుర్కొంటున్న యిబ్బందులు—వాగన్ల కొరత, దూర ప్రాంతాలకు ఎరువులను రవాణా చేయడంలో వస్తున్న యిబ్బంది, మార్కెటింగ్ నెట్ వర్క్ యివన్నీ దృష్టిలో వుంచుకుని నాన్-పూల్ ఎరువులు జిల్లాలకు కేటాయించుతారు.

శ్రీ జె. దామోదరరావు :—ఇతర జిల్లాలకు, కరీంనగర్ జిల్లాకు యీ విషయంలో భేదమేమైనావుందా? వుంటే తెలుపుతారా?

శ్రీ జె. చొక్కారావు :—భేదం లేదు. ప్రభుత్వం అన్నివిషయాలు అలోచించి అన్ని జిల్లాలకు కేటాయించడం జరుగుతుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—కేంద్ర ప్రభుత్వం మనకు ఎలాట్ చేసిన క్వాంటిటీ మనం యిప్పటికి తెచ్చుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద వున్న స్టాకును అన్ని జిల్లాలకు లిఫ్ట్ చేయడం జరిగిందా? కేవలం ఎలాట్ మెంట్ పేపర్ మీదనే వుందా? లిఫ్ట్ చేయడం జరిగిందా? ఉదాహరణకు విశాఖ నుంచి నెల్లూరు జిల్లాకు 200 బస్తాలు ఎలాట్ చేశారు. అది తెచ్చుకోలేదు వారు. ఇప్పటికైనా మనం ఎలాట్ చేసినది అన్ని జిల్లాలకు సక్రమంగా లిఫ్ట్ అయిందా?

శ్రీ జె చొక్కారావు :—మొన్ననే నేను తెలిపాను. చాలావరకు ఎరువులు వచ్చాయి. ఇంకా కొంత రావలసి వున్నది. ఈ నెలాఖరులోగా మనకు ఎలాట్ చేసిన ఎరువులను తెప్పించడం కొరకు ప్రయత్నం జరుగుతున్నది. రెండు మూడు రోజులనుంచి మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడినదానిపైన కొంత వేగన్స్ సౌకర్యం జరిగి మొన్నటి నుంచి సరఫరా కొంచెం ఎక్కువ సంఖ్యలో వస్తున్నది. నిన్ననే మన ముఖ్యమంత్రిగారు మళ్లీ కేంద్ర ప్రభుత్వాన్ని మనకు ఎలాట్ చేసిన మొత్తం ఎరువు యీ నెలాఖరులోనే మనకు అందే ఏర్పాటు చేయాలని కోరడం కూడా జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:— నేను అడిగినది అది కాదు. డిస్ట్రిక్టు వైజ్ ఎలాట్ మెంట్ చేశాము అన్నారు. ఆ డిస్ట్రిక్టువైజ్ చేసిన ఎలాట్ మెంట్ జిల్లాలకు అందిందా ? కేంద్రప్రభుత్వం మనకు యిచ్చిన దాని విషయం.

శ్రీ జె. చొక్కారావు : — కేంద్రప్రభుత్వం మనకు ఎలాట్ చేసినది. అక్కడ నుంచే ప్రతిజిల్లాకు—ఇక్కడకువచ్చి మళ్లీ ఎలాట్ మెంట్ అనేది వుండదు. ఏ ఫ్యాక్టరీనుంచి వచ్చినా, మద్రాసునుంచీగాని, వైజాగ్ నుంచిగాని, యింక ఎక్కడ

అయినాసరే మన రాష్ట్రానికి ఎలాట్ చేసింది ఆ జిల్లాలకు అక్కడనుంచే వాగన్సులో పంపించాము. ఇప్పుడు రోడ్ వయిన 500 మైళ్లవరకు లారీట్రాన్స్‌పోర్టు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా కేంద్రప్రభుత్వాన్ని వెయ్యి మైళ్లవరకు యీ రోడ్డు ట్రాన్సుపోర్టుకు అనుమతి యివ్వమని కోరుతున్నాం దీనిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతున్నది

శ్రీమతి జె ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :— ఈ కోటా అంతా ఇక్కడికి రాదు ఏ డిస్ట్రిక్టుకు ఆ డిస్ట్రిక్టుకు పంపిస్తాం అంటే కొన్ని డిస్ట్రిక్ట్సుకు ట్రెయిన్స్ పోతాయి. అక్కడ వాగన్సుద్వారా పంపుతారా; ఏ విధంగా డిస్ట్రిక్టువైజ్ పంపకం చేయడానికి ఆలోచిస్తున్నారు? అన్ని వేగన్సు దొరుకుతాయా?

శ్రీ జె. చొక్కారావు :— ట్రెయిన్ వుంటే ట్రెయిన్, లేకపోతే లా

శ్రీ సి వి. కె. రావు (కాకినాడ) :— ఈ కోరమండల్ ఫెర్టిలైజర్ ప్రొడక్షన్ ఎంత; అది జిల్లాలకు ఏ ప్రాతిపదికపై పంపకం చేస్తున్నారు? రాష్ట్రనికి అవతల ఎంత సరుకుపోతున్నదో చెప్పగలరా?

శ్రీ జె చొక్కారావు :— కోరమాండల్‌లో ఉత్పత్తి అయినదానిలో మన రాష్ట్రానికి కొంత ఎలాట్ చేయడం జరుగుతున్నది, ఆ వివరాలు ప్రస్తుతం నా వద్ద లేవు అవసరమనుకుంటే వారికి అందజేస్తాను.

శ్రీ పి జనార్ధనరెడ్డి :— మన ఆంధ్ర ప్రదేశ్‌కు ఎరువుల అవసరం ఎంత? అందులో ఎంతభాగం ఇప్పుడు సరఫరా చేయగలుగుతున్నాం? ఎంత పర్సెంటేజ్ లెక్కలలో చెప్పండి. మొత్తం మీద ఆంధ్ర ప్రదేశ్‌కు 15 పర్సెంట్ తక్కువ వచ్చిందనుకుంటే, 15 పర్సెంట్ జిల్లాలకు తక్కువ వస్తుందా? గ్రామాలకు అట్లానే ఆ పర్సెంటేజ్ ప్రకారమే తక్కువ వస్తుందా?

శ్రీ జె. చొక్కారావు :— ఇప్పుడు మన రాష్ట్రానికి ఖరీఫ్‌లో 8 లక్షలు కావాలని మనం వత్తిడి చేస్తున్నాం. 1 88 ఇప్పుడు ఎలాట్ చేయడం జరిగింది. ఇంకా ఎక్కువ కావాలని ప్రయత్నం జరుగుతున్నది. మన ముఖ్యమంత్రిగారు ఎంతో వత్తిడి చేస్తున్నారు దీనిలో గౌరవసభ్యులు ఏమీ అనుమానపడవద్దని మనవిచేస్తున్నాను

ARREARS OF REBATE TO THE WEAVERS CO-OPERATIVE SOCIETIES

768—

*4655 Q.—Sri C. V. K. Rao :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether there are arrears of rebate of rupees one crore to Apex and Primary Weavers Co-operative Societies ;

(b) if so, what are the causes of this accumulated arrears of rebate and when does the Government propose to disburse the same;

(c) whether Government is proposing to appoint a committee for the development of handloom industry ; and

(d) if so, what are its main objects ?

The Minister for Municipal Administration (Sri Challa Subbarayudu deputised for the Chief Minister ):—

(a) Yes, Sir.

(b) The main cause for the accumulation of arrears of rebate is the financial difficulties of the Government. The increase in the volume of business of societies and the consequent increase in the quantum of rebate allowed by them has also contributed to the accumulation of arrears.

With a view to clear off entire admissible claims, out of the pending claims Rs. 104·79 lakhs, Government have recently issued orders sanctioning an amount of Rs. 75.38 lakhs and a further sum of Rs. 10.00 lakhs is also released.

(c) Yes, Sir. The Committee has already been appointed.

(d) The Committee was constituted with a view to consider the issues relating to various aspects of development of Handloom Induustry in Andhra Pradesh with particular reference to the recommendations made by Santhanam Committee in Tamilnadu and Task Force Committee of Government of India.

శ్రీ సి. వి. కె. రావు :— హాండ్‌లూంకు సంబంధించి పెట్టాలనుకున్నది కార్పొరేషనేనా ? లేక కమిటీయా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :— కార్పొరేషన్ కాదు. ఒక కమిటీని కానిస్టిట్యూట్ చేయడం జరిగింది. ఆ కమిటీ హాండ్‌లూం ఇండస్ట్రీ అభివృద్ధికి సంబంధించి అన్ని యాస్పెక్ట్స్‌లోకి వెళ్లి ఆలోచిస్తుంది.

శ్రీ సి. వి. కె. రావు :— ఇప్పుడు కమిటీ అంటున్నారు. ఇంతకు ముందు స్టేట్ గవర్నమెంట్ ఒక కార్పొరేషన్‌ను వేస్తామన్నట్లుంది? తరువాత యీ 75 లక్షలు పే చేస్తామన్నారు, 25 లక్షలు ఎరియర్స్ ఇవ్వవలసి ఉంటుందను కుంటాను. ఎప్పుడు పే చేస్తారు ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :— ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) .— ఈ రిబేటు విషయంలో డైరెక్టుగా చేనేత పారిశ్రామికులకు వుపయోగపడకుండా దుర్వినియోగం జరుగుతున్నదనే కంప్లెయింట్స్ ప్రభుత్వానికి ఇప్పటికే వచ్చివుండాలి. దానిని పరిశీలించి, యీ రిబేటు పద్ధతిలోగాకుండా, యింకో పద్ధతిలో చేనేత పారిశ్రామికులకే సక్రమంగా అందజేసేందుకు ఆలోచిస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :— ఇప్పుడివన్నీ పరిశీలించడానికి ఒక కమిటీ వేశాము. ఇతర రాష్ట్రాలలో .... ఇదివరకు సంతానం కమిటీ కూడా ఒకసారి రిపోర్టు యిచ్చింది, మీరు చెప్పిన దానితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఈ రిబేటు చాలా దుర్వినియోగం అవుతున్నది. బోగస్ క్లెయిమ్స్ కూడా ఉన్నాయి

అయినాసరే మన రాష్ట్రానికి ఎలాట్ చేసింది ఆ జిల్లాలకు అక్కడనుంచే వాగన్సులో పంపించాము. ఇప్పుడు రోడ్ వయిన 500 మైళ్లవరకు లారీట్రాన్స్‌పోర్టు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా కేంద్రప్రభుత్వాన్ని వెయ్యి మైళ్లవరకు యీ రోడ్డు ట్రాన్సుపోర్టుకు అనుమతి యివ్వమని కోరుతున్నాం. దీనిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతున్నది

శ్రీమతి జె ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :— ఈ కోటా అంతా ఇక్కడికి రాదు ఏ డిస్ట్రిక్టుకు ఆ డిస్ట్రిక్టుకు పంపిస్తాం అంటే కొన్ని డిస్ట్రిక్ట్సుకు ట్రెయిన్స్ పోతాయి. అక్కడ వాగన్సుద్వారా పంపుతారా, ఏ విధంగా డిస్ట్రిక్టువైజ్ పంపకం చేయడానికి ఆలోచిస్తున్నారు? అన్ని వేగన్సు దొరుకుతాయా?

శ్రీ జె చొక్కారావు :— ట్రెయిన్ వుంటే ట్రెయిన్, లేకపోతే లారీ.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— ఈ కోరమండల్ ఫెర్టిలైజర్స్ ప్రొడక్షన్ ఎంత; అది జిల్లాలకు ఏ ప్రాతిపదికపై పంపకం చేస్తున్నారు? రాష్ట్రానికి అవతల ఎంత సరుకుపోతున్నదో చెప్పగలరా?

శ్రీ జె చొక్కారావు :— కోరమాండల్‌లో ఉత్పత్తి అయినదానిలో మన రాష్ట్రానికి కొంత ఎలాట్ చేయడం జరుగుతున్నది, ఆ వివరాలు ప్రస్తుతం నా వద్ద లేవు అవసరమనుకుంటే వారికి అందజేస్తాను.

శ్రీ పి జనార్ధనరెడ్డి :— మన ఆంధ్ర ప్రదేశ్‌కు ఎరువుల అవసరం ఎంత? అందులో ఎంతభాగం ఇప్పుడు సరఫరా చేయగలుగుతున్నాం? ఎంత పర్సెంటేజ్ లెక్కలలో చెప్పండి. మొత్తం మీద ఆంధ్ర ప్రదేశ్‌కు 15 పర్సెంట్ తక్కువ వచ్చిందనుకుంటే, 15 పర్సెంట్ జిల్లాలకు తక్కువ వస్తుందా? గ్రామాలకు అట్లానే ఆ పర్సెంటేజ్ ప్రకారమే తక్కువ వస్తుందా?

శ్రీ జె. చొక్కారావు :— ఇప్పుడు మన రాష్ట్రానికి ఖరీఫ్‌లో 8 లక్షలు కావాలని మనం వత్తిడి చేస్తున్నాం. 1 88 ఇప్పుడు ఎలాట్ చేయడం జరిగింది. ఇంకా ఎక్కువ కావాలని ప్రయత్నం జరుగుతున్నది. మన ముఖ్యమంత్రిగారు ఎంతో వత్తిడి చేస్తున్నారు. దీనిలో గౌరవసభ్యులు ఏమీ అనుమానపడవద్దని మనవిచేస్తున్నాము.

**Arrears of Rebate to the Weavers Co-operative Societies**

768—

*4655 Q.—Sri C. V. K. Rao :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether there are arrears of rebate of rupees one crore to Apex and Primary Weavers Co-operative Societies ;

(b) if so, what are the causes of this accumulated arrears of rebate and when does the Government propose to disburse the same :

(c) whether Government is proposing to appoint a committee for the development of handloom industry ; and

(d) if so, what are its main objects?

The Minister for Municipal Administration (Sri Challa Subbarayudu deputised for the Chief Minister ):—

(a) Yes, Sir.

(b) The main cause for the accumulation of arrears of rebate is the financial difficulties of the Government. The increase in the volume of business of societies and the consequent increase in the quantum of rebate allowed by them has also contributed to the accumulation of arrears.

With a view to clear off entire admissible claims, out of the pending claims Rs. 104·79 lakhs, Government have recently issued orders sanctioning an amount of Rs. 75.38 lakhs and a further sum of Rs. 10.00 lakhs is also released.

(c) Yes, Sir. The Committee has already been appointed.

(d) The Committee was constituted with a view to consider the issues relating to various aspects of development of Handloom Induustry in Andhra Pradesh with particular reference to the recommendations made by Santhanam Committee in Tamilnadu and Task Force Committee of Government of India.

శ్రీ సి. వి. కె. రావు :— హాండ్‌లూంకు సంబంధించి పెట్టాలనుకున్నది కార్పొరేషనేనా ? లేక కమిటీయా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :— కార్పొరేషన్ కాదు. ఒక కమిటీని కాన్‌స్టిట్యూట్ చేయడం జరిగింది. ఆ కమిటీ హాండ్‌లూం ఇండస్ట్రీ అభివృద్ధికి సంబంధించి అన్ని యాస్పెక్ట్స్‌లోకి వెళ్లి ఆలోచిస్తుంది.

శ్రీ సి. వి. కె. రావు :— ఇప్పుడు కమిటీ అంటున్నారు ఇంతకు ముందు స్టేట్ గవర్నమెంట్ ఒక కార్పొరేషన్‌ను వేస్తామన్నట్లుంది? తరువాత యీ 75 లక్షలు పే చేస్తామన్నారు, 25 లక్షలు ఎరియర్స్ ఇవ్వవలసి ఉంటుందను కుంటాను. ఎప్పుడు పే చేస్తారు ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :— ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) .— ఈ రిబేటు విషయంలో డైరెక్టుగా చేనేత పారిశ్రామికులకు వుపయోగపడకుండా దుర్వినియోగం జరుగుతున్నదనే కంప్లైయింట్స్ ప్రభుత్వానికి ఇప్పటికే వచ్చివుండాలి. దానిని పరిశీలించి, యీ రిబేటు పద్ధతిలోగాకుండా, యింకో పద్ధతిలో చేనేత పారిశ్రామికులకే సక్రమంగా అందజేసేందుకు ఆలోచిస్తారా ?

శ్రీ జె వెంగళరావు :— ఇప్పుడివన్నీ పరిశీలించడానికి ఒక కమిటీ వేశాము. ఇతర రాష్ట్రాలలో .... ఇదివరకు సంతానం కమిటీ కూడా ఒకసారి రిపోర్టు యిచ్చింది, మీరు చెప్పిన దానితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఈ రిబేటు చాలా దుర్వినియోగం అవుతున్నది. బోగస్ క్లెయిమ్స్ కూడా ఉన్నాయి

ఇవన్నీ దృష్టిలోకి తీసుకుని, వారికి ఏ విధంగా సహాయం చేయాలనేది ప్రభుత్వం ఆలోచించి దానికొరకు కమిటీ వేసినది.

శ్రీ బి. బసప్ప (ఉరవకొండ): — ఈ సొసైటీలలో లెక్కలు అట్లా అంటే అట్లా వ్రాసి రిబేటు లాక్కోడానికి ప్రయత్నం చేస్తున్నారు కాని అది చేనేత పని వారికి అందడం లేదు. వీవర్సు చేసిన పనినిబట్టి, పనితనాన్ని బట్టి వారికే యీ రిబేటు యివ్వడానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా స్కీము ఉన్నదా?

శ్రీ సి.హెచ్. సుబ్బారాయుడు :— ఇతర రాష్ట్రాలలో ఎట్లా వున్నదో, సంతానం కమిటీ గాని, కేంద్ర ప్రభుత్వ కమిటీ గానీ—అన్నీ దృష్టిలో పెట్టుకొని గౌరవ సభ్యులు చెప్పిన విషయం కూడా దృష్టిలో పెట్టుకొని పరిశీలించడం జరుగుతుంది. ఇందుకోసమే ఒక కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీవారు మినిమం వేజస్ విషయం కూడా ఎగ్జామిన్ చేయబోతున్నారు. కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత చూస్తాము.

శ్రీ జి. కోటయ్య (చీరాల) —రిబేటు యివ్వడంలోని ఉద్దేశం మంచిది. ఒక మనిషి రూపాయి విలువగల బట్ట కొంటే అతనికి 0.90 పైసలకే యివ్వాలనీ, దానివల్ల చేనేత బట్ట అధికంగా అమ్ముడవుతుందని, యీ పారిశ్రామికులకు పని కలుగుతుందనీ ఉద్దేశం. కానీ సొసైటీలే దొంగ లెక్కలు వ్రాసి యీ రిబేటు ధనాన్ని అనుభవిస్తున్నాయి. అట్లా కాకుండా చేనేత పారిశ్రామికునికే సరాసరి యీ పది పైసల రిబేటు అందేటట్లు ప్రభుత్వం ఏదైనా స్కీము ప్రవేశపెట్టుతుందా?

శ్రీ సి.హెచ్. సుబ్బారాయుడు :—ఈ కమిటీ అన్ని యాస్పెక్ట్సు ఆలోచించి రిపోర్టు యిచ్చిన తరువాత ఆలోచిస్తాము.

శ్రీ సి.వి.కె. రావు :—దొంగ లెక్కలు ఏ మేరకు వున్నాయో అంచనా ఉన్నదా? దొంగ లెక్కలను అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకోబోతున్నారు?

శ్రీ సి.హెచ్. సుబ్బారాయుడు :—క్లెయిమ్సు పెట్టినంత మాత్రం చేత వారికి యివ్వడం లేదు. ఆ క్లెయిమ్సు ఎడ్మిజబుల్ అవునా కాదా అనేది కూడా పరిశీలన చేసిన తరువాతనే యిస్తున్నారు. అందువల్లనే పేమెంట్సుకు కూడా కొంత ఆలస్యమవుతున్నది

శ్రీ వంకా సత్యనారాయణ :—వేల్పూరు సొసైటీలో కాగితాల మీద ఎట్లా ఎడ్జస్ట్ చేసి రిబేటు తీసేసుకుంటారో నేను గతసారి చెప్పాను. ఇట్లాగే చాలా సొసైటీలున్నాయి, మంత్రిగారు కమిటి వేశామన్నారు? ఆ కమిటీలో సభ్యులెవరు? టరమ్స్ ఆఫ్ రిఫరెన్సు ఏమిటి?

Sri Ch. Subbarayudu :—Sri Ramachandrarao Kalyani, M.L.A.
Sri M. Somappa.
Sri Pragada Kotaiah, M.L.C.
Sri Yeeranna

Sri T. Ramakrishna
Sri B. Sriramulu, Former President, Hyderabad Handloom Weavers' Central Co-operative Association.
Sri S. V. Giri, Deputy Secretary to Government, Finance Department.
Sri P. D. Lakshminarayana, Director of Handlooms and Textiles.
Sri Sivaram, I.A.S. is the Chairman & Commissioner of Endowments.

శ్రీ టి. నరసింహారెడ్డి (జమ్మలమడుగు) :—రీసెంట్‌గా శాంక్షను చేసిన రిబేటు కడప జిల్లాకు ఆపు చేసిన విషయం వాస్తవమా ? అయితే కారణాలేమిటి?

శ్రీ సి హెచ్ సుబ్బారాయుడు :—అది నాకు తెలియదు.

శ్రీ వి శ్రీకృష్ణ (మంగళగిరి) :—మంత్రిగారు చదివిన పేర్లలో రిబేటు దుర్వినియోగం చేసే సొసైటీలకు సంబంధించిన ప్రతినిధులు ఉన్నారు. రిబేటు దిగమింగేవారిలో భాగస్వాములు, వారిని సమర్థించేవారు యిందులో సభ్యులుగా ఉన్నారు. ఈ దుర్వినియోగాన్ని బయటపెట్టడానికి కావలసిన మనుషులను కూడా కొంతమందిని యిందులో వేస్తే బాగుంటుంది కదా ?

శ్రీ జె. వెంగళరావు :—బయటపెట్టడానికి పనికివచ్చేవారుకూడా అందులో ఉన్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఇందులో నానఫీషియల్సు అంతా—ఒక్కరు తప్ప—రిబేటు ఉండాలని కోరేవారే. నూటికి 75 సొసైటీలు రిబేటు మింగేస్తున్నాయి. కమిటీకిచ్చిన టరమ్స్ ఆఫ్ రిఫరెన్సులో రిబేటు విషయం కూడా ఉన్నదా ?

Sri Ch. Subbarayudu :—"The Committee was constituted with a view to consider the trends relating to various aspects of development of Handloom Industry in Andhra Pradesh with particular reference to the recommendations of Santhanam Committee in Tamilnadu and Transport Committee of Government of India". I have already answered that Sir under answer to (d).

శ్రీ జె. వెంగళరావు :—సంతానం కమిటీ రిపోర్టు యిచ్చింది. అందులో అన్ని వున్నాయి. ఈ కమిటీలో కూడా మంచివారు చాలా మంది ఉన్నారు.

## SUPPLY OF BAMBOO TO THE PAPER MILLS AT KAGAZNAGAR

764—

* 3194 Q.—Sri K. Ranga Das (Kollapur) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) the price fixed per tonne of bamboo being supplied to the paper mills, at Kagaznagar ;

(b) the year-wise quantity of bamboo (in tonnes) supplied from 1965 to 1973 together with the price at which it was supplied; and

(c) whether there is any proposal to enhance the price of the bamboo supplied to the mills from 1974?

The Minister for Endowments (Sri Sagi Suryanarayana Raju deputised for the Chief Minister):-(a) Rs. 35 per metric tonne.

(b) The particulars are as detailed below:

| Sl. No. | Name of the District | Lease year (October to September) | Quantity supplied in metric tonnes | Price fixed |
|---|---|---|---|---|
| 1. | Adilabad. | 1964-65 | 24,428·000 | Rs. 3 per tonne. |
| | | 1965-66 | 26,269.753 | |
| | | 1966-67 | 44,457.483 | |
| | | 1967-68 | 45,692.096 | |
| | | 1968-69 | 64,404.570 | |
| | | 1969-70 | 68,991.523 | |
| | | 1970-71 (upto 31-3-1971) | 63,563.805 | |
| | | 1970-71 (from 1-4-1971 to 30-9-1971) | 8,518.705 | Rs. 35 per tonne. |
| | | 1971-72 | 55,342.269 | Rs. 35 per tonne. |
| | | 1972-73 (upto 31-10-1973) | 50,701.004 | Rs. 35 per tonne. |
| 2. | Khammam. | 1964-65 | 13,406.000 | Rs. 5 per tonne |
| | | 1965-66 | 14,445·000 | Rs. 5 ,, |
| | | | 4,865.000 | Rs. 6.50 ,, |
| | | 1966-67 | 21,539·035 | Rs. 5 ,, |
| | | | 5,184.000 | Rs. 6.50 ,, |
| | | 1967-68 | 10,532.588 | Rs. 5 ,, |
| | | | 13,000.000 | Rs. 6.50 ,, |
| | | 1968-69 | 7,177.000 | Rs. 5 ,, |
| | | | 5,543.000 | Rs. 6.50 ,, |
| | | 1969-70 | 7,198·000 | Rs. 5 ,, |
| | | | 8,282.000 | Rs. 6.50 ,, |
| | | 1970-71 (upto 31-3-1971) | 6,081.000 | Rs. 6.50 ,, |
| | | | 8,030.000 | Rs. 5 ,, |
| | | 1970-71 (from 1-4-1971 to 30-9-1971) | 7,265.000 | Rs. 35 ,, |
| | | 1971-72 | 12,356.736 | Rs. 35 ,, |
| | | 1972-73 (upto 31-10-1973) | 25,072.604 | Rs. 35 ,, |

(c) There is no proposal for the present.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—సమాధానం టేబిల్ మీద పెట్ట బడినది.

శ్రీ కె.రంగదాసు :—టేబిల్ మీద పెట్టిన స్టేటుమెంటు ప్రకారం టన్నుకు మూడు రూపాయలు మొదలు 35 రూపాయల వరకుధర నిర్ణయించినట్లు ఉన్నది. ఒక్కొక్క లారీ లోడ్ కాగజ్ నగర్ ఫ్యాక్టరీకి 18 రూపాయలకు యిస్తూ 210 రూపాయలవరకూ వచ్చారు. ఒక టన్ను 35 రూపాయల చొప్పున ఫ్యాక్టరీ వారికి యిస్తే, అదే టన్ను గవర్నమెంటు రేటు ప్రకారం యితరులకు, చేతి వృత్తులవారికి యిచ్చేటప్పుడు—తగ్గింపు రేటు 50-55 రూపాయలున్నది. మధ్య ప్రదేశ్ లో 68 రూపాయలు వుంటే యింత తగ్గింపు ధరకు ప్రభుత్వం యివ్వడానికి కారణం ఏమిటి ?

శ్రీ జె. వెంగళరావు :—మూడు రూపాయలచొప్పున 30 సంవత్సరాలు బిర్లావారు ఎంజాయి చేశారు, సోమానీలు 5 రూపాయల చొప్పున ఎంజాయి చేశారు. మన గవర్నమెంటు వచ్చిన తరువాత వారినుంచి 35 రూపాయల చొప్పున వసూలు చేసినాము. అవసరమైతే యితర రాష్ట్రాలలో వున్నదానిని దృష్టిలో పెట్టుకొని చేయాలని ఆలోచన ప్రభుత్వానికి వున్నది

శ్రీ కె. రంగదాసు :—ముఖ్యమంత్రిగారు ప్రస్తుతానికి ప్రపోజల్ లేదన్నారు. ఇప్పుడు సెలవిచ్చారు, ఆలోచిస్తామని.

శ్రీ జె. వెంగళరావు :—35 రూపాయలకు పెంచాము వెనుకటి ఎగ్రిమెంటు రెండు సంవత్సరాలక్రితం అయిపోయింది. అప్పటినుంచీ యీ రేటున—ఇప్పటినుంచీ కలెక్టు చేస్తున్నాము.

శ్రీ కె. రంగదాసు :—12 నెలలు సప్లయి చేసినట్లు ఇక్కడ ఉంది. ఫారెస్టు రూల్సు ప్రకారం ఆగస్టు, సెప్టెంబరు రెండు నెలలు కొట్టకూడదు. ఎవరైనా కొట్టినట్లయితే పెనాల్టీలు వేస్తారు. అది చట్టం. అటవీశాఖమంత్రి గారికి తెలియదో, తెలిసి మరచిపోయారో కాని వీరికి రెండు నెలలు ఏ విధంగా పొడిగించారో చెబుతారా ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—సంవత్సరానికి ఒకేసారి కౌలుకు ఇవ్వడంవల్ల మధ్యలో పనిచేసి ఉంటారు.

శ్రీ వంకా సత్యనారాయణ :—బిర్లా ఫాక్టరీలో ప్రభుత్వానికి షేర్లు ఉన్నాయా ? మనం ఏమైనా అప్పు యిచ్చామా ? 1970—71లో రెండు రూపాయల చొప్పున మనకు ఇచ్చేటప్పుడు ఐదువేల చిల్లరకు మనకు చెల్లించారు. 35 రూపాయిలైన తరువాత 7265కు చెల్లించారు. ధర పెంచిన తరువాత ఇంత తక్కువ ఎందుకైనది ? వేరు మిల్లుకు సరుకు తక్కువ వెడుతోందా ? లేక రహస్యంగా సరుకు కొట్టుకుపోతున్నారా ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—కొట్టుకువెళ్ళినట్లు మాకు తెలియదు.

శ్రీ జె. వెంగళరావు :—రహస్యంగా కోర్టుకు వెళ్ళడానికి లేదు. లీజ్ పిరీడ్ అయిపోయినతరువాత కొద్ది మాసాలలోనే అంకెలు చూడండి తెలుస్తుంది. ఏ విధంగా పెరిగిందో తెలుస్తుంది. హయ్యస్ట్ కలెక్టు చేస్తున్నాం

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—వెనుకటి ధరనుబట్టి వసూలుచేసినది ఇందులో వేశారు, తరువాత అంత మొత్తం వసూలైనది.

శ్రీ కె. రంగదాసు :—రెండు నెలలు ఎందుకు కోట్టారంటే సంవత్సరానికి లీజ్‌కు ఇచ్చారని మంత్రిగారంటున్నారు. అది రూల్సుకు విరుద్ధం, డిపార్టుమెంటునుంచి తెలుసుకుని ఐనా సవరణ చేస్తారా ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—ఆలోచిస్తాము.

ABOLITION OF GRAZINC TAX IN RESPECT OF VILLAGE FORESTS

765—

*4452 Q.—Sri N. Venkataratnam Naidu (Rapur) :—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Government is not getting any revenue from the village forests after the abolition of grazing tax in respect of the village forests; and

(b) if so, whether there is any proposal to handover the village forests to Panchayats by disreserving those areas and transfer the forest staff of those regions to the areas of thick forests which yield sufficient revenues ?

*Sri Sagi Suryanarayana Raju :–(a) Forests are not separately classified as village forests. Loss of Revenue on account of abolition of grazing fees in the forest areas is estimated at Rs. 12 lakhs in 1968.

(b) There is no proposal to hand over any forests to Gram-Panchayats.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు :—మంత్రిగారు 12 లక్షలు నష్టం వచ్చిందని ఒప్పుకున్నారు. గ్రామపంచాయతీలు ఆదాయం పెంచుకోవడానికి అవకాశం ఉంది. డిఫారెస్టు చేసి గ్రామపంచాయతీలకు ఎందుకు ఇప్పించకూడదు? మంత్రిగారు కూడా యాత్రాస్థలం చూడడానికి మా ప్రాంతం వచ్చినప్పుడు చూసారు. ఇప్పుడు జరుగుతున్నదేమంటే కంపల్సరీగా డ్రైవ్ వేసి మేకలున్నా లేకపోయినా, ఉన్నాయని కేసులు పెట్టి గ్రామాలనుంచి వసూలు చేస్తున్నారు. ఈ విషయం ఆలోచిస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—ప్రస్తుతం రిజర్వ్ అడవులలో రిజర్వ్ భూములు, రిజర్వ్ చేయలేదని ప్రకటించిన మూడు రకాల అడవులు ఉన్నాయి. వాటిని మార్చడానికి వీలులేదు. డిరిజర్వ్ చేసినవి పట్టాల ద్వారా రైతులకు ఇవ్వడానికి రివెన్యూ వారికి అప్పగిస్తాం తప్ప మరొక మార్గం లేదు. పంచాయతీలకు ఇక్కడ, ఏమి రాకపోవడం, నష్టం రావడం అంతా ఇదివరకు జరిగింది.

పశువులను, అంటే ఆవులు, గేదెలు గొర్రెలు, ఫారెస్టులో ఊరికే మేయడాని ఏర్పాటు చేసారు. 12 లక్షల వరకు నష్టం వచ్చిందేమోనని అంచనా వేయడం జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— చెట్టు చేమా లేని రిజర్వ్ ఫారెస్టులు ఇప్పటికి ఉన్నాయి. వాటిని డీరిజర్వ్ చేసి పేద వారికి పట్టాలు ఇస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— చాలా వరకు ఇదివరకే ఇవ్వడం జరిగింది. ప్లాంటేషన్స్ వేసి క్రొత్త ఫారెస్టులు పెంచడానికి వాటిని ఉంచారు.

శ్రీ ఒ. వెంకటసుబ్బయ్య (వెంకటగిరి) :— రిజర్వ్ ఫారెస్టులు అనేవి కొన్ని రివెన్యూ లెక్కలలో పోరంబోకులుగా ఉంటున్నాయి. తహసిల్దారు వాటిని లీజ్‌కు పట్టాలు ఇస్తున్నారు దానిపై ఫారెస్టు డిపార్టుమెంటు వారు కేసులు పెడుతున్నారు. తహసిల్దారుపై పెట్టెబదులు ప్రజలపై కేసులు పెడుతున్నారు. దీనిని విచారిస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— మరొక ప్రశ్న అడిగితే విచారిస్తాం.

శ్రీ పి జనార్ధనరెడ్డి:— క్రొత్త ఫారెస్టు లైన్ అని ఒకటి వేశారు. దాని క్రింద అనేక గ్రామాలు, చెరువులు, తటాకాలు ఉన్నాయి. తటాకాల క్రింద వెయ్యి ఎకరాలు సాగయేవి కూడా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితులలోనైనా రిలీజ్ చేసి గ్రామాలకు ఇస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు·— క్రొత్తగా ఏమీ కలుపుకోలేదు. ఎస్టేటు ఎబాలిషన్ తరువాత అక్రమంగా పట్టాలక్రిందఉన్న భూములను ఆఫీసర్లను వేసి పరీక్ష చేసి తిరిగి అడవులలో చేర్చారు. క్రొత్తగా ఏమీ కలుపుకోలేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— నిజామాబాదు జిల్లాలో చెట్టు, ఏమిలేకుండ రిజర్వ ఫారెస్టులున్నాయి. వాటిని ద్యూల్డు తరగతులవారికి ఎలాట్ చేస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:— మరొక ప్రశ్న అడిగితే ఆలోచిస్తాం.

శ్రీ ఎమ్. నానాదాసు:— చెట్లు లేని ఫారెస్టు ఏరియాలలో మరల చెట్లు వేసి పెంచే కార్యక్రమం చేస్తున్నామని మంత్రిగారు అన్నారు. ఆ విధంగా చెట్లు లేని ఫారెస్టు ఏరియాలు ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని ఎకరాలున్నాయి? ఎన్ని ఎకరాలలో చెట్లు వేసి పెంచుతున్నారు?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:— మరొక ప్రశ్న అడగాలి.

శ్రీ వి శ్రీకృష్ణ:— తమరు కొంచెం ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వాలి. అన్నింటికి మరొక ప్రశ్న అడగాలంటే ఎట్లా? ఇంతాక రంగదాసుగారు అడిగారు— రెండు నెలలు ఫారెస్టు రూల్సు ప్రకారం కొట్టకూడదని, ఎట్లా చేశారని.

మిస్టర్ స్పీకర్:— ఆ ప్రశ్న నుంచి తరువాత ప్రశ్నకు పోయాం.

శ్రీ వి. శ్రీకృష్ణ:— జవాబు ఇచ్చే పద్ధతి గురించి చెప్పాలి ఫారెస్టు రూల్సుకు విరుద్ధముగా ఎందుకు చేస్తున్నారంటే సమాధానం లేదు, ఇంతకు

ముందు రివెన్యూ డిపార్టుమెంటువారు పట్టాలకు ఇస్తే ఫారెస్టువారు కేసులు పెడుతున్నారు, ఎందువల్ల అంటే మరొక ప్రశ్న అన్నారు. ఇది చాలా రిలవెంట్ విషయం. మరొక ప్రశ్న వేస్తే చెబుతాను అని నాలుగుసార్లు అన్నారు. ప్రతి దానిని దాటవేస్తే ఎట్లా?

శ్రీ జె. వెంగళరావు:—ప్రశ్నకు సంబంధించిన ఉపప్రశ్న వేస్తే సమాచారం ఉంటుంది, సమాధానం చెప్పగలుగుతారు? స్వీపింగ్‌గా అడుగుతూంటే ఎట్లా చెప్పగలరు? ఫారెస్టు రూల్సుకు సంబంధించి రంగదాసుగారు అడిగారు. అసలు ప్రశ్నకు సంబంధం లేదు. ఏ మంత్రి ఐనా శతావధానం ఎట్లా చేయగలరు? గ్రామీణ అడవులలో పుల్లరి విషయమై ప్రశ్న. తహసిల్దారు పట్టాలు ఇవ్వడం ప్రశ్న గురించి అడిగితే ఏమి చెబుతారు? ఉపప్రశ్నకు సంబంధించి ఉండాలి.

Mr. Speaker:— I do not remember that. But, what Mr. Nanadoss has asked the last supplementary, it is certainly difficult for the Minister to answer on this question.

శ్రీ వి శ్రీకృష్ణ:—ప్రశ్నకు సంబంధించిన ఉపప్రశ్నలే. చాలా రిలవెంట్ అవునో కాదో ఆలోచించండి. ఫారెస్టు రూల్సు ప్రకారం రెండు నెలలు కొట్ట కూడదని ఉంది. కొడుతున్నట్లు ఇక్కడ ఉంది. రూల్సుకు విరుద్ధంగా ప్రవర్తించారు కదా అంటే-- అది రిలవెంట్ కాదా? దానికి జవాబు లేకపోతే ఎట్లా? అన్నీ మంత్రిగారి అరచేతిలో ఉండాలి.

శ్రీ జె. వెంగళరావు:— శతావధానం ఎట్లా చేయగలరు? ప్రశ్నకు సంబంధించిన ఉపప్రశ్న వేస్తే చెప్పవచ్చును. వేరే కావాలంటే సమాచారం తెప్పించి ఇస్తారు

### REVERSION OF FOREST RANGERS IN ADILABAD CIRCLE

766—

*4340 Q.—D. Krishna Reddy (Narasaraopet) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Government have reverted some Forest Rangers in Adilabad Circle in the year 1973 and the affected persons obtained stay orders from High Court;

(b) whether it is also a fact that the Government reverted some senior Rangers to provide places for the persons who obtained stay orders; and

(c) whether it is not the policy of the Government to create supernumerary posts in such cases to provide all the persons affected, and if so, the reasons for not following the same procedure in the case of these Forest Rangers?

Sri Sagi Suryanarayana Raju:-(a) During 1973 no Forest Range Officers were reverted in adilabad Circle nor did the affected persons obtained stay orders from High Court. However in 1972 three Range Officers, who were reverted obtained stay orders from the High Court.

(b) One Range Officer senior to the three who obtained stay had to be reverted.

(c) No Sir; Does not arise.

శ్రీ ఎ. శ్రీరాములు (ఏలూరు) :—స్టే ఆర్డరు పొందిన రేంజర్సును నియమించడానికి సీనియరుగా ఉన్న వారిని రివర్టు చేశామన్నారు. అదేమి పద్ధతి? అందులో ఏమి న్యాయం ఉంది? 9-10 a. m.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—ఏ పోస్టయినా క్రొత్త పోస్టు లేనప్పుడు రివర్టు చేసే మార్గం ఉంది. హైకోర్టు యిచ్చిన స్టే ఆర్డరును మన్నించాము.

శ్రీ ఎ. శ్రీరాములు :—జూనియర్సు కోర్టుకువెళ్ళి స్టే ఆర్డర్సు తెచ్చుకుంటే సీనియర్సును రివర్టు చేశారు. సీనియర్సు కూడా కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకోవాలనే అర్థం వస్తున్నది. అందరిని కోర్టుకు పంపించాలని ఉద్దేశ్యమా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—అందరినీ కోర్టుకు పంపించాలని మేమెందుకు అనుకుంటాము? వారు వెళ్ళితే ఏమి చేయవలసినది ఆలోచిస్తాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ప్రతి డిపార్టుమెంటులోను యిట్లానే జరుగుతోంది, ప్రతిఒక్కరు కోర్టుకు పోవడం జరుగుతున్నది. అందుచేత కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్న వారికి సూపర్‌న్యూమరరీ పోస్టులు క్రియేటుచేసి ఎవరికీ యిబ్బంది లేకుండా చేస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—జనరల్ పాలసీ క్రింద జరుగుతున్నది. ప్రతి మనిషికి ప్రొమోషన్ డిప్రొమోషన్ రావచ్చును. మనకు కూడా అలాగే వస్తున్నది. దీనికోసం ఎందుకంత బాధ?

శ్రీ సి. వి. కె. రావు :—మంత్రిగారు తత్వశాస్త్రం లోకి పోతున్నారు. ఇప్పుడు కోర్టుకు వెళ్ళే ముందు ప్రభుత్వానికి ముద్ర ఉంది కనుక ఆలోచించి న్యాయాన్ని ఎందుకు చేయరు? కోర్టుకు ఎందుకు తరమాలి?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—ఇదివరకు పాలసీలో ఉన్నది మనవి చేశాను. క్రొత్త పాలసీ కావాలంటే ముఖ్యమంత్రి గారితో మనవి చేసి ఆలోచిస్తాము.

## TRANSFER OF CATTLE FAIRS TO MARKET COMMITTEES

767—

* 3453—(D) Q.—Sri N. Venkatiah (Kodangal) :—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the cattle fairs (weekly markets) have been transferred from the Panchayats to the Market Committees as per the provisions of the Integrated Marketing Act; and

(b) if not, whether the Government will take action to implement the provisions of the Act?

The Minister for Social Welfare (Sri B. Sreerama Murty) deputised for the Chief Minister :

A:—

(a) Seven Gram Panchayats have handed over cattle markets to the Agricultural Market Committees.

(b) The Government have since decid d that the existing public markets under the control of Panchayat Raj bodies may be retained with them and that any new markets to be opened in future may be brought within the purview of A. P (Agricultural Produce and Live Stock) Markets Act 1966 Necessary steps are being taken for amending the said Act.

శ్రీ ఎన్. వెంకటయ్య .—మంత్రిగారు రెండవ ప్రశ్నకు చెప్పిన సమాధానం అర్థం కాలేదు

మిస్టర్ స్పీకర్ :—మళ్ళీ చెప్పండి

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఎ. 7 గ్రామ పంచాయతీలు కేటిల్ మార్కెట్సును వ్యవసాయ మార్కెట్ కమిటీలకు అప్పగించడం జరిగింది.

బి ప్రస్తుతం ప్రభుత్వం వారికి వచ్చిన రిప్రజెంటేషన్సు మీద ఒక నిర్ణయానికి వచ్చారు ఇదివరకు ఉన్నటువంటి మార్కెటు యార్డ్సు ఏవీ పంచాయత్ రాజ్ బాడీస్ నుంచి మార్కెటు కమిటీలకు బదిలీ చేయాలని అనుకోవడం లేదు. భవిష్యత్తులో తెరువబడే క్రొత్తమార్కెట్లను మార్కెట్సు చట్టంలోకి తొందరలోనే తీసుకువస్తారు

శ్రీ ఎన్. వెంకటయ్య ·—ఇంతవరకు మార్కెటు కమిటీ చట్టం మార్పు చేయాలని మార్కెట్సును గ్రామ పంచాయతీలకు అప్పచెప్పాలనే ఉద్దేశ్యంతో దానికి అనుగుణంగా ఆదేశాలివ్వడం జరిగింది. అయినప్పటికి 1966 మార్కెటు కమిటీ చట్టంవచ్చి 8 సంవత్సరాలైనది, యింతవరకు మీరు యిచ్చిన ఆదేశం ప్రకారం యార్డు గ్రామ పంచాయితీల ఆధీనం చేసినట్లు తెలుస్తున్నది. దీని మీద మార్కెటు కమిటీలు కోర్టుకు వెళ్లడం జరిగింది ఎంత లోపల చట్టాన్ని సవరిస్తారు?

శ్రీ బి శ్రీరామమూర్తి :—తొందరలోనే

శ్రీ పి. శ్రీరామమూర్తి :—అధ్యక్షా, ఇప్పటికీ మార్కెట్సు ప్రయివేటు యాజమాన్యం క్రింద ఉన్నవి. వాటిని ప్రభుత్వం తీసుకోడానికి చర్య తీసుకుంటారా?

శ్రీ బి శ్రీరామమూర్తి .—ప్రయివేటు మానేజిమెంటుకు సంబంధించిన వివరం నా దగ్గర లేదు.

శ్రీ డి వెంకటేశం (కుప్పం) :—అధ్యక్షా, పశువుల సంతలను పంచాయతుల నుంచి మార్కెటు కమిటీలకు బదిలీ చేయడంవల్ల చాలమటుకు పంచాయతులకు యిన్కం తగ్గిపోయింది. ఇలాంటి పరిస్థితులలో పునఃపరిశీలన చేసి మార్కెటు కమిటీలకు యివ్వకుండా పంచాయతీలకే పశువుల సంతలను యిచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ బి. శ్రీరామమూర్తి :— అది చేయాలనే ఉద్దేశ్యం దానికోసం కావలసిన మార్పు చట్టంలో తేవడానికి ప్రయత్నం జరుగుతున్నది.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—మంత్రిగారు ప్యూచరులో ఏమైనా పంచాయతీలు కనుక కాటిల్ మార్కెట్సు పెడితే వాటిని మార్కెటు యార్డు పర్వ్యూలోకి తీసుకుంటామన్నారు పంచాయతులకు ఎక్కువ యిన్కం రావడానికి వీలుగా వాటిని పంచాయతులలోనే ఉండడానికి ఎందుకు ప్రయత్నం చేయకూడదు ?

శ్రీ బి శ్రీరామమూర్తి :—అధ్యక్షా, ఇవి మార్కెటుయార్డ్సుకి బదిలీ చేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యం. అందుకోసం యిదివరకు చట్టం చేయడం జరిగింది. ఎగ్జిస్టింగ్ పంచాయత్స్ నుంచి ట్రాన్స్ఫరు చేసేటప్పుడు వాటికి యిబ్బంది వస్తుంది కాబట్టి అటువంటివి తీసుకోకుండా ఉండడానికి చట్టంలో కావలసిన మార్పు తేవడానికి ప్రయత్నం జరుగుతున్నది. క్రొత్తగా పెడితే అటువంటివి మాత్రం డైరెక్టుగా మార్కెటు యార్డ్సు క్రింద ఉంచాలని ప్రభుత్వంయొక్క ఆలోచన.

శ్రీ పి. జనార్దనరెడ్డి :— అధ్యక్షా, చట్ట ప్రకారం గ్రామ పంచాయత్స్ యొక్క తీర్మానం లేకుండా కెటిల్ మార్కెట్సును తీసుకోడానికి అధికారం లేదు. అయినప్పటికీ రిజల్యూషన్ లేకుండా తీసుకుంటున్నారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—అధ్యక్షా, నేను మనవిచేసేది: గ్రామ పంచాయతీనుంచి కాటిల్ మార్కెట్సు అగ్రికల్చరల్ మార్కెట్సు కమిటీస్కి యివ్వడం గురించి ఇప్పుడు పంచాయతీల క్రింద ఉన్న మార్కెట్సును మార్కెటు కమిటీలకు యివ్వకుండా ఉండడానికి ప్రభుత్వం నిర్ణయించి చట్టంలో సవరణ తీసుకురావాలని ఉద్దేశించిందని మనవిచేశాను

శ్రీ వి. చక్రధరరావు (నిజామాబాద్) :—పురపాలక సంఘాలకు సంబంధించి కూడా యిదే పరిస్థితి ఉంది అక్కడ మునిసిపల్ స్థలాలలో సంత నడుస్తున్నది. వాటిని తీసుకుంటే పురపాలక సంఘాలకు చాలా నష్టం జరుగుతుంది. పంచాయతి సమితుల క్రింద ఉన్న వాటికి ఏ విధముగా నైతే మార్కెటు కమిటీలకు యివ్వకుండా చట్టంలో సవరణ తీసుకుని రావాలనుకుంటున్నారో అదే విధముగా పురపాలక సంఘాలకు కూడా వర్తించేటట్లు సవరణ తీసుకువస్తారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—అది ఎగ్జామిన్ చేయవలసి ఉంటుంది.

## Losses in District Co-operative Marketing Societies

768—

* 3287 Q.—Sri V. Srikrishna :—Will the hon. Minister for Co-operation be pleased to state :

(a) whether investigations are made regarding the causes for the huge losses incurred during the last 5 years by the various District Co-operative Marketing Societies ; and

(b) if so, what are the findings of such enquiries ?

The Minister for Co-operation (Sri B. Subba Rao) :—(a) & (b) The major reason for the losses is due to the handling of pool fertilisers. These losses were detected during the course of inspection of societies, enquiries conducted into the affairs of the societies and proper action under various provisions of the Act, has been taken in respect of all such losses.

శ్రీ బి. వి. సుబ్బారావు —అధ్యక్షా, ఇప్పుడు నేను మనవి చేసిన కారణాలకు అదనంగా లాసెస్‌కు యితర కారణాలు మనవి చేస్తున్నాను. ఇదివరకు ప్రభుత్వం క్రెడిటు మీద డి. సి. ఎం. ఎస్. కు ఫెర్టిలైజర్సు లోన్సు యివ్వడం జరిగేది. తరువాత డి సి. ఎం. ఎస్. బాకీ పడడంవల్ల 1970 లో ఆపేశారు. అందువల్ల పెద్ద ఎత్తున వ్యాపారం జరగలేదు. కంట్రోల్డు కమోడిటీస్ అమ్మకాలలో ప్రాఫిట్ మార్జిన్ ఉండడం లేదు. తరువాత కొన్ని రకాలైన ఎరువులు ఖర్చు కాకపోవడం చాలా నిలవ ఉండిపోయాయి. తరువాత తక్కువ ధరకు అమ్మమని ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేయిడంవల్ల తక్కువ ధరకు అమ్మడంతో నష్టాలు వచ్చాయి. చాలకాలంగా గోడౌన్స్‌లో ఉండిపోవడంవల్ల నష్టం రావడం రైల్వే ప్రయాణాలలో షార్టేజెస్. కొంతమంది కంట్రాక్టర్సు సరుకు సప్లయి చేయడంవల్ల వచ్చిన లాసెస్ గురించి యాక్షను తీసుకోబడుతుంది. తరువాత ప్రొక్యూర్‌మెంటు బిజినెస్‌లో ఎఫ్. సి. ఐ కి యివ్వడంలో రేట్సు మార్జిను ఉండడం, మామూలు ధరకు కొనడం సరుకు సరిగా లేదనడం ధరలు తక్కువ యివ్వడం, బోర్డు ఆఫ్ డైరెక్టర్సు యొక్క మిస్ మానేజ్‌మెంటు కూడా ఉంది. తరువాత హెవీ ఎస్టాబ్లిష్మెంట్ చార్జెస్ వల్ల ఈ లాసెస్ జరుగుతున్నాయి అని రిపోర్టువల్ల తెలుస్తున్నది. లాసెస్‌ను యికముందు రాకుండా ప్రివెంటు చేయడం ఎలా అనే దాని మీద సమగ్రంగా కలెక్టర్సు పర్సనల్‌గా చూసి రిపోర్టు పంపించవలసిందని ప్రభుత్వం అడిగింది వచ్చిన వెంటనే యాక్షను తీసుకుంటాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, కలెక్టర్సును అడిగాము అంటున్నారు. 2,3 సం,లుగా అన్ని సొసైటీల విషయాలు వచ్చినవి. నిన్న అనంతపురం సొసైటీ విషయముకూడ వచ్చినది. మిస్ అప్రొప్రియేషన్, ఫ్రాడ్ ఇవన్నీ బిజినెస్‌లో వున్నాయి. వీటిని పరిశీలించి కలెక్టర్సును రిపోర్టు పంపించమని అడిగితే గుంటూరు డి. సి. ఎమ్. ఎస్. కి సంబంధించి రిపోర్టును పంపించమంటే 3 సం.ల నుంచి కలెక్టరు తొక్కిపెట్టారు, అసలు కో ఆపరేటివ్ మీదనే మూవ్‌మెంట్ మీదనే అసహ్యాము కలిగే పరిస్థితి ఏర్పడుతున్నది. అందువల్ల వాటిని సరిచేయడానికి ప్రూవ్డ్ ఇంటిగ్రిటీ, ఆనెస్టీ వున్న అఫీషియల్స్, నాన్ ఆఫీషియల్స్‌తో ఒక కమిటీని వేసి పరిశీలింప చేయిస్తారా? కొత్త బాడీలను తీసుకువచ్చేముందు పరిశీలన జరిపిస్తారా ?

శ్రీ బి సుబ్బారావు :—కలెక్టర్స్‌ని రిపోర్టు 15 రోజులలో పంపించాలని చెప్పడం జరిగింది తరువాత గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను తప్పనిసరిగా పరిశీలించి కమిటీ వేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తుంది.

శ్రీ వంకా సత్యనారాయణ :—జిల్లావారీగా ఏ. డి సి. ఎమ్. ఎస్ లో ఎంత నష్టము వస్తున్నది, పశ్చిమ గోదావరిలో వరదలవల్ల అమ్మోనియా కొట్టుకొని పోయి ఎంతో నష్టము వచ్చినది తెలియచేస్తారా ?

శ్రీ బి. సుబ్బారావు :—పశ్చిమ గోదావరి జిల్లాలో 71-72లో 33 లక్షలు నష్టము వచ్చింది.

శ్రీ ఎ. హనుమంతరావు (కొవ్వూరు) :—33 లక్షల రూ.లు దేనివల్ల నష్టము వచ్చినదో వివరిస్తారా ?

శ్రీ బి సుబ్బారావు :—సైక్లోన్ వల్ల ఫెర్టిలైజర్స్ పోయినవని దానివల్ల 33 లక్షలు నష్టము వచ్చినట్లు వుంది.

శ్రీ ఎ. హనుమంతరావు:—ఖాళీ బస్తాలయినా గోడౌన్స్‌లో కన్పించినవా ?

శ్రీ బి. సుబ్బారావు :— లాస్ రావడానికి చాల కారణాలు చెప్పారు.

శ్రీ ఎ. హనుమంతరావు :—అప్పుడున్న ప్రెసిడెంట్సు ఎవరు ? వరదలవల్ల కొట్టుకుపోయినపుడు గోడౌన్స్‌లో ఖాళీ సంచులైనా మిగిలినవా లేదా ?

శ్రీ బి. సుబ్బారావు :—5 సం.లలో లాస్ అని జనరల్‌గా అడిగారు.

శ్రీ ఎ. హనుమంతరావు :—ఆ సం.లో వున్న ప్రెసిడెంటు ఎవరు ? ఖాళీ సంచులు వున్నవా లేదా ?

శ్రీ బి. సుబ్బారావు :—71-72 సం.రపు ప్రెసిడెంటు పేరు ఇక్కడ లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ :—పేరు ఎందుకు తెలియదండి.

శ్రీ జె. వెంగళరావు :—ఎట్లా తెలుస్తుంది ? కరెక్టుగా చెప్పకపోతే తప్పు కాదా ? చూసి చెబుతారు.

శ్రీ ఎ. హనుమంతరావు :—ప్రస్తుతము పార్లమెంటు సభ్యునిగావున్న కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు అవునా కాదా ?

శ్రీ బి. సుబ్బారావు :—అప్పుడున్న ప్రెసిడెంటు ఎవరో తెలియదు. ఆఖరున వున్నది అల్లూరి బాపినీడు గారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—1971లో 33 లక్షలు లాస్ వచ్చిందంటున్నారు. 1971 లో సైక్లోన్ రాలేదు. సైక్లోన్ 1969లో వచ్చింది. 71లో పశ్చిమ గోదావరి జిల్లాలో వచ్చినదేమో తెలియదు. మిస్‌లీడింగ్ ఆఫ్ ది హౌస్ అవుతుంది. 71లో అక్కడ సైక్లోన్ రాలేదు.

శ్రీ బి. సుబ్బారావు :—జనరల్‌గా చెప్పాను లాసెస్‌కి అది ఒక కారణము అని చెప్పాను. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సయిక్లోన్ల్ వల్ల కొన్ని సం. లలో నష్టము వచ్చినదని చెప్పాను.

మిస్టర్ స్పీకర్ :—మామూలు సయిక్లోన్ కాదు 33 లక్షలు కొట్టుకు పోయే సయిక్లోన్.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—33 లక్షలు అంటే మామూలు మాట కాదని మంత్రిగారికి తెలియాలి. నవ్వులాటగా తీసివేస్తున్నారు. దీనిని ఏవిధంగా రాబట్టుతారు ?

శ్రీ బి సుబ్బారావు :—నష్టము రావడానికి కారణము కనుక్కోబడుతున్నది. బాధ్యులైనవారిమీద సివిల్ అండ్ క్రిమినల్ యాక్షను తీసుకోనబడుతుంది.

శ్రీ యన్ వెంకటరత్నం :—అధ్యక్షా, గుంటూరు డి. సి. ఎమ్. ఎస్. కి సంబంధించి దఫాలవారీగా 2 సం.ల నుంచి కంప్లెయింట్స్ ఇవ్వడం జరుగుతున్నది. దయ తలచి మొన్ననే సూపర్‌సీడ్ చేశారు. సూపర్‌సీడ్ అవుతూవుండగా 30 వ తేదీన కొన్ని వందల బస్తాలు బ్లాక్‌లో అమ్ముకొన్నారని యమ్ ఎల్. ఏ లము సంతకాలు చేసి యిచ్చాము. గుంటూరు డి.సి.ఎమ్.ఎస్.లో వచ్చిన నష్టమెంత ?

శ్రీ బి. సుబ్బారావు :—గుంటూరులో 71-72లో 25 లక్షలు.
70-71 లో 26 లక్షలు.

శ్రీ యన్. అమరనాథరెడ్డి (వాయిల్‌పాడ్) :—ప్రతి జిల్లాలోను 25,30 లక్షలు నష్టమంటున్నారు. మొత్తము రాష్ట్రములో 20 కోట్ల వరకు నష్టము వుంటుంది. ముఖ్యమంత్రిగారు ఆలోచించి ఒక హైకోర్టు జడ్జి చేత సమగ్రముగా విచారణ జరిపిస్తారా ?

శ్రీ జె వెంగళరావు :—తమకు తెలియనిది కాదు ఒకరిని మించినవారు ఒకరు దీనిని కాదనడము లేదు. ఏమి చేయాలనే ఆలోచన వుంది. దీనికి స్పెషల్ పోలీసు డిపార్టుమెంటు అప్పాయింట్ చేయవలసివుండేటట్లు వుంది. ప్రాసిక్యూషన్స్ లాంచ్ చేయాలి హైకోర్టు జడ్జి ఎందుకు ?

శ్రీ వి శ్రీకృష్ణ :—తరువాత ప్రాసిక్యూషన్. ప్రూవ్డు ఇంటిగ్రిటీ, ఆనెస్టీ వున్న అఫీషియల్స్, నాన్‌ఆఫీషియల్స్‌తో ఒక కమిటీని వేసి మరల ఎన్నికలు జరిపేముందుగానే విచారణ చేయిస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయి. అలాంటి కమిటీని వేస్తారా ?

శ్రీ జె వెంగళరావు :—అందువల్లనే ఎక్స్‌టెన్షన్ యివ్వకుండా పెర్సన్స్ ఇన్‌ఛార్జిని వేశాము. ఇక్కడ కొంతమంది విమర్శించారు. అయినా మేము భయ పడకుండా గవర్నమెంటు కంట్రోల్‌లోకితీసుకొని పాలన చేయాలని. దీనిలో వున్న దొంగలమీద యాక్షను తీసుకోవాలని ఆలోచ చేస్తున్నాము. ఏమిచేయాలనేది ఆలోచన చేసి చెబుతాను.

శ్రీ సి. దాస్ (సత్యవీడు) :—దీనికి హైకోర్టు జడ్జి గాని, పోలీసు డిపార్టు మెంటు కాని అవసరము లేదు. బీరువాలలో ఫైల్స్ పేరుకొని వున్నాయి. వాటిని విప్పి చూస్తే విషయాలు తెలుస్తాయి దానికి పూనుకొంటారా?

శ్రీ జె. వెంగళరావు :—పూనుకొంటాము.

శ్రీ కె. వి. ఆర్. యస్. పద్మనాభరాజు (శృంగవరపుకోట) :—విజయ నగరం డి.సి. ఎమ్ ఎస్. లో ఫ్రాడ్ జరిగింది? అక్కడ ఎంత నష్టము వచ్చినదో చెబుతారా?

శ్రీ జె. వెంగళరావు :—విజయనగరం దానికి దీనికి భేదము ఏమీ లేదు 21 జిల్లాల్లో బాగా వున్నవి ఏవో వెతకాలి కాని చెడ్డవి ఏవో వెతకవలసిన అవసరము లేదు. అన్నింటికి కలిపే ఏమి చేయాలో ఆలోచించాలి. ఆలోచించి అసెంబ్లీ అయ్యేలోపలే చెబుతాను.

శ్రీ ఎ. మదనమోహన్ (సిద్దిపేట) :—జిల్లావారీ అంకెలు వున్నట్లు వుంది. ఏ జిల్లాలో ఎంత నష్టము వచ్చినదో చెబుతారా? If he does not have the information, let him prepare the statement as to who was the Managing Committee and all and place it on the Table of the House.

శ్రీ బి. సుబ్బారావు :—1971-72లో శ్రీకాకుళం— రు. 1,30,000 1971-72లో. విశాఖపట్టణం— 18 లక్షలు, కృష్ణా 5 లక్షలు, గుంటూరు 25 లక్షలు నెల్లూరు 4 లక్షలు, చిత్తూరు— 14 లక్షలు, కడప 25 లక్షలు, అనంతపురం—79 వేలు మహబూబ్‌నగర్ 84 లక్షలు, నల్గొండ 17 లక్షలు, ఖమ్మం 27 వేలు, వరంగల్లు 24 లక్షలు, మెదక్ 36 లక్షలు, కర్నూలు 1.35 లక్షలు, కరీంనగర్ రు 1,65,000 నిజామాబాద్ - 85 వేలు ఆదిలాబాద్ 12 లక్షలు, హైదరాబాదు రు, 1,07,000.

మిస్టర్ స్పీకర్ :— అయిదు సంవత్సరాల లాస్ A statement of the losses as well as the names of the Presidents and the Directors of the Committees may be prepared and placed on the Table of the House. 9-30 a.m

శ్రీ బి సుబ్బారావు:— అలాగేనండి.

శ్రీ వంకా సత్యనారాయణ:— తమ దృష్టికి వెస్టు గోదావరి డి సి యం. ఎస్. లో వేలకొలది అమ్మోనియం బస్తాలు దుర్వినియోగం చేయడం, లక్షల కొలది నీటిలో మునగడం ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము ముఖ్యమంత్రిగారు విచారణ చేస్తామని ప్రామిస్ చేశారు. ఇటువంటివి అన్ని జిల్లాల్లో వున్నాయని తేలింది కనుక ఒక హౌస్ కమిటీ వేసి విచారణ జరిపిస్తారా?

శ్రీ జె. వెంగళరావు:— హౌస్ కమిటి వేస్తే ప్రాసిక్యూషన్ లాంచ్ చేయగలుగుతారా? తప్పు జరిగిందని మేము ఒప్పుకొంటున్నాము. యాక్షన్ తీసుకుంటున్నాము అని చెప్పినప్పుడు ఇంకా హౌస్ కమిటి ఎందుకు?

మిస్టర్ స్పీకర్ :— ఇంత పెద్ద మేటర్, ఆడిటైల్స్‌లోకి పోలేము.

Let that information come and then we can see how we can deal with it.

Sri A. Sreeramulu:— Is the Government prepared to take immediate action under the Maintenance of Internal Security Act and place all the Presidents behind the bars?

శ్రీ జె. వెంగళరావు:— వారు ప్రెసిడెంటుగా లేరు. గవర్నమెంటు పర్సన్ ఇన్‌చార్జిని వేసింది. క్రిమినల్‌గా ప్రొసీడ్ కావడానికి నాకు అభ్యంతరం లేదు.

శ్రీ హనుమంతరావు:— కేవలం ఎరువుల విషయంలోనే కాక ధాన్యం, బియ్యం విషయంలో కూడా ఎన్నో జరుగుతున్నవి మొడరన్ రైస్ మిల్స్ కడుతున్నారు ఆ లాస్ కూడా చెప్పండి. వెస్టు గోదావరిలోని మొడరన్ రైస్ మిల్ లాస్ ఎంతో కూడా చెప్పండి.

12.10 p.m. మిస్టర్ స్పీకర్:— అన్నీ కలిపే చెప్పారు.

## FINANCE CORPORATION FOR THE BACKWARD CLASSES

769—

* 3356-Q.—Sri M. Nagi Reddy (Gurajala) :—Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) whether the Government has set up a finance Corporation for the Backward classes ;

(b) if so, the functions of the Corporation ; and

(c) the names of ten members of the Corporation ?

Sri B. Srirama Murthy :—(a) Yes sir.

(b) To undertake major programmes for the benefit of Listed Backward Classes in the field of Agriculture, Animal Husbandry Small Scale, Village and Cottage Industries etc.

| | | | |
|---|---|---|---|
| (c) | (1) | Deputy Secretary, Finance & Planning Department. | Member |
| | (2) | Joint Secretary or Deputy Secretary Panchayati Raj Department. | Member |
| | (3) | Director of Social Welfare. | Member |
| | (4) | Director of Industries and Commerce. | Member |
| | (5) | Director of Agriculture. | Member |
| | (6) | Director of Animal Husbandry. | Member |
| | (7) | Registrar of Co-operative Societies. | Member |
| | (8) | Managing Director, Agro-Industries Corporation. | Member |
| | (9) | An Officer to be nominated by the Government as Managing Director. | Member |

(10) Five non-officials belonging to Backward Classes to be nominated by Government representing experts and representatives of the Backward Classes. Members.

శ్రీ వంకా సత్యనారాయణ:— ఈ కమిటి పని ప్రారంభించిందా? ప్రారంభిస్తే ఎవరికి ఎటువంటి సహాకారం చేసింది?

శ్రీ బి. శ్రీరామమూర్తి:— పని ప్రారంభం కాలేదు. తొందరగానే ప్రారంభం అవుతుంది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— ఈ సంస్థకు మేనేజింగ్ డైరెక్టరుగా బ్యాక్‌వర్డ్ క్లాస్ అఫిషియల్‌ను వేయటానికి ఆలోచిస్తారా?

శ్రీ బి. శ్రీరామమూర్తి:— ఆ పని జరిగింది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— పేరు చెబుతారా?

Sri B. Srirama Murty:— The Joint Director of the Office of the Social Welfare. Some other details will be given during the course of my reply to the debate.

శ్రీ సి. వి. కె. రావు:— నాన్ అఫిషియల్ మెంబర్స్ ఎవరు? ఎప్పుడు పని ప్రారంభం అవుతుంది? ప్రారంభ దశలో ఇది చేసే పని ఏమిటి?

శ్రీ బి. శ్రీరామమూర్తి:— 5 మందిని నాన్ అఫిషియల్ మెంబర్స్‌ను వేయాలి. ఇంకా వేయడం జరగలేదు. రిజిస్ట్రేషన్ కావాలి. బైలాస్ పూర్తి కావాలి. ఈ తంతు అంతా వుంది. కొంత టైము పడుతుంది. ఏమైనా ఇది నెల రోజుల్లో పూర్తి అవుతుందని నమ్ముతున్నాను.

**Postponed from 23-6-1974 to 12-7-74 for further Supplementaries.**

603—

*** 4056 Q.—Sri A. Sriramulu:—Raiding of godowns at Gundugolanu village.**

శ్రీ జె. వెంగళరావు:— ఇదివరకు గుండుగొలను ప్యాడీసీజ్ విషయంలో చెప్పిన విషయాలు సంతృప్తికరంగా లేవని, వివరాలు కావాలని అడిగారు. సివిల్ సప్లయిస్ కమీషనర్ గారిచే విచారణ చేయించాను. గౌరవ సభ్యులు చెప్పిన అనుమానాలకు కొంత కారణం వున్న మాట నిజమే. సివిల్ సప్లయిస్ విజిలెన్స్ సెల్ వారు. డి. ఆర్. వో. రిలీజ్ చేసిన దాని మీద సంతృప్తి చెందకుండా వారు ఫస్టు క్లాస్ మెజిస్ట్రేట్‌తో ఎంక్వయిరి చేయించారు. వారందరి మీదా ప్రాసిక్యూషన్ లాంచ్ చేయడం జరిగింది సీజ్ చేసినదాని మీద 60 పర్సెంట్ లెవీ తీసుకోవడం జరిగింది. వారు చెప్పిన మాటతో నేను ఏకీభవిస్తున్నాను. రెవెన్యూ ఇన్స్‌పెక్టరును రివర్టు చేసి ఎల్. డి. సి. గా వేసి చివరకు రిట్రెంచ్‌మెంట్ వరకూ వచ్చిందన్నారు. నేను తృప్తి పడలేదు రివార్డు ఇవ్వవలసివుంది. అవసర

మయితే అవుట్ ఆఫ్ సీనియారిటీతో అతనికి - హెల్ప్ చేయవలసివుంది గవర్నమెంటు యాక్షన్ తీసుకుంటుంది.

Postponed from 5-7-1974 to 12-7-74 for further Supplementaries

705—

* 3449-(I) Q.—Sri Nallapareddi Srinivasul Reddy :—Acquisition of Lands in Yousufguda

శ్రీ యం. వి. కృష్ణారావు: — మొన్న ఈ ప్రశ్నమీద సభ్యులు ఫర్దర్ ఇన్వెస్టిగేషన్ కావాలని అడిగారు In August 1965, the A. P. Housing Board sent a requisition for acquiring certain lands in S. Nos. 45 to 48 of Yousufguda Village, Hyderabad, West Taluk Hyderabad district for construction of Low Income Group Housing Colony. Accordingly, Land Acquisition proceedings were initiated. While Sri Farahatullah claimed the entire compensation amount as the sole owner of the land acquired, one Smt. Agamma put in a claim as a protected tenant in occupation of the land and claiming 60% of the compensation amount to be awarded for the land. Subsequently, petitions for claims and counter claims were filed by Sri Farahatullah and Smt. Agamma before the Land Acquisition Officers concerned.

Sri Farahatullah in his representation dt. 27-5-1972 addressed to Chief Secretary alleged that Smt. Agamma has been shown as a protected tenant by tampering with the Revenue Records and that compensation was paid to her for which she was not entitled. He has also alleged that the compensation of Rs. 6,39,882-87 drawn for payment to Smt. Agamma did not reach her in full and that she was paid only an amount of Rs. 11,000 and that what had happened to the remaining amount is not known. He has therefore requested that the matter may be got investigated by the Crime Branch, C. I. D. Deparment. Sri Farahatullah has also enclosed a copy of his letter dt. 27-5-71 and requested the Chief Minister for taking necessary action in his letter dated 21-1-1974.

Sri P. V. Narsimha Rao as Special Deputy Collector for Land Acquisition is reported to have passed an order on 31-12-71 (on which date itself he handed over charge of the post to another officer on transfer) awarding 60% of the compensation to the alleged protected tenant Smt. Agamma and 40% to Sri Farahatullah. Sri S.A.Rahim who took charge as Special Tahsildar for Land Acquisition subsequently on 7-2-72 is reported to have disbursed the compensation amount accordingly without making proper enquiry into the petitions filed before him by Sri Farahatullah.

On a complaint preferred by Sri Farahatullah, the Crime Branch C. I. D., Hyderabad registered a case and conducted investigation with reference to the village records. I. G. of Police reported that several interpolations were made in the village records and that the conduct of the officers concerned with the Land Acquisition Proceedings is suspicious.

Pending investigation into the matter by the Crime Branch, Departmental enquiry has also been conducted into the matter. The First Member, Board of Revenue has conducted a preliminary enquiry into the alleged irregularities in the Land Acquisition Proceedings and the extent to which the Land Acquisition Officers of the Revenue Department were responsible, and reported that the two officers viz., Sri P.V Narasimha Rao, Special Deputy Collector and Sri S.A. Rahim, Special Tahasildar committed very serious and grave irregularities without properly observing rules and regulations resulting in payment of huge compensation amount to wrong claimants: The First Member has also recommended that departmental action may be initiated against the two officers for the gross abuse of powers in the discharge of their duties. After careful examination of the matter, Government issued orders in Memo.no.229/S6/73.2. Revenue, dated. 15-10-1973. 9-40 a. m

(1) placing Sri P.V.Narasimha Rao formerly Special Deputy Collector (L A.) and Sri S.Rahim, formerly Special Tahsildar (L.A.) under suspension with immediate effect pending further enquiry into the matter; and

(2) appointing the Collector of Hyderabad as the Enquiry Officer to conduct departmental enquiry into the allegations and to submit his findings and recommendations to the Government.

Accordingly Sri. P. V Narasimha Rao, Deputy Collector and Sri. S. A. Rahim, Tahsildar were kept under suspension with effect from 2-10-1973 and 19-10-1973 respectively. The Tahsildar, Hyderabad kept Sri C.Chennakesavulu, Patvari of Yousufguda village under suspension with effect from 18-8-1972.

The two accused Officers offered their explanations before the Enquiry Officer (Collector, Hyderabad) who is examining them with reference to the connected records. As soon as the Enquiry Report and the records of enquiry is received by the Government, a decision will be taken.

Regarding the investigation by the Crime Branch C.I.D. the latest position is as follows;

Charge sheet u/s, 420,466,468,471 r/w Sec.120(b) I.P,C. was filed on 27-5-1974 in the Court of the MetropolitonCity II Magistrate, Hyderabad against the following accused.

1. Marpakula Agamma,
2. Alam Sailoo,
3. Sadiq Mohiuddin,

4. C. Chenna Kesavulu, Patwari of Yusufguda Village, (now under suspension)

5. Syed Abdul Raheem, the then Special Tahasildar, Hyderabad (now under suspension)

Sri C.V.K. Rao -Sir, the Minister is going on reading. Unless a copy is placed on the table of the House, how the Members will follow?

Sri M.V. Krishna Rao:—All the above five accused were produced before the Magistrate and the case was taken on file by the Court in C.C. No. 2593/74. The Magistrate released all the accused on bail. The case came up for hearing on 10-6-1974 in the Court and was again adjourned to 25-6-1974 for filling copies of all documents including those requisitioned from Collector, Hyderabad. All the documents have since been supplied by the Collector. The case was posted on 4-7-1974 for framing charges The defence Advocate represented to the Court for hearing arguments before framing charges against the accused. The Court adjourned the case to 18-7-74 for hearing the arguments.

It is also reported that out of the eight accused in the origina F.I.R. the following three accused have not been charge sheeted.

1. Sri P. V. Narasimha Rao, the then Special Dy. Collector, land acquisition, Housing Board,(now under suspension)

2. Sri Patwari Dasarath of Khairatabad village; and

3. Sri Raiz Ahmed Ansari, Ex. Public Prosecutor and Advocate.

Of the above, Nos. 1 and 3 are cited as prosecution witnesses on the advice of the Legal Adviser, Crime Branch, C. I. D. and A.P.P.O. of the concerned Court.

Sri C.V.K. Rao :—Sir let the Minister give the gist of his statement, otherwise it is very difficult to follow. How can we ask supplimentaries unless we follow.

Mr. Speaker;—Now supplementaries have to follow immediately. Any how we will see. Better such long statements are placed on the table of the House.

శ్రీ యం. వి. కృష్ణారావు:—డిటేల్సు అడిగారుగాబట్టి చదివాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—అధ్యక్షా, ఇది 11 లక్షల చిల్లర డీల్. క్రియేటెడ్ ప్రొటెక్టెడ్ టెనెంట్ ఆగమ్మ, పట్వారి దగ్గరనుండి పెద్ద ఆఫీసర్సు వరకు అందరు రికార్డ్సును టాంపర్ చేశారు. ల్యాండు ఎక్విజిషన్ ఆఫీసరు బదిలీ అయి రిలీఫ్ అయిపోతూ 11 లక్షల చిల్లరకు ఎవార్డు పాసుచేసి వెళ్ళారు. వెంటనే ల్యాండు ఎక్విజిషన్ తహసిల్దారు డబ్బు డిస్బర్స్ చేశాడు. 6 లక్షలు ప్రొటెక్టెడ్ టెనెంటుకు యిచ్చారు. 5 లక్షల చిల్లర ల్యాండు ఓనరుకు యిచ్చారు. 6 లక్షలు ప్రొటెక్టెడ్ టెనెంటువద్ద ఉన్నాయి. ఆమెకు 11 వేలు యిచ్చి అఫిషియల్స్,

నాన్ అఫిషియల్స్ మిగతా డబ్బు పుచ్చుకున్నమాట యదార్థమా ? ఈ విషయము పరిశీలించారా ? ఆమె అంత డబ్బు ఎక్కడ దాచుకుంటుంది ? ఆ విషయం పరిశీలించారా ?

శ్రీ యం. వి. కృష్ణారావు :—అదే ఇన్వెస్టిగేషన్ జరిగింది. తక్కువ డబ్బు వచ్చిందని పిటిషన్ వచ్చింది, యిన్వెస్టిగేషన్ జరిగింది. ఆమెకు 6 లక్షల 39 వేల 882 రూపాయిల 87 పైసలు యిచ్చినట్లు అతనికి వచ్చిందేమో 4 లక్షల 26 వేల 588 రూపాయల 59 పైసలకు అని వుంది. కాని ఆగమ్మకు 11 వేలు ముట్టిందని కంప్లైయింటు వచ్చింది. దానిమీద ఎంక్వయిరీ చేయడం, యాక్షన్ తీసుకోవడం ఇన్వెస్టిగేషన్ చేయడం జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—రిపోర్టు వచ్చింది ఫిబ్రివరి 72 లో, 1973 అక్టోబరులో యిద్దరిని సస్పెండు చేశారు. ఇంత జాప్యానికి కారణము ఏమిటి? ఇంకెంతమంది ఆఫీసర్లు యిందులో యిన్వాల్వ అయివున్నారు, వారిమీద ఏమి చర్య తీసుకున్నారు ?

శ్రీ యం. వి. కృష్ణారావు :- బోర్డు మెంబరును వేయడం, అతను ఎంక్వయిరీ చేయడం, తరువాత ఎంక్వయిరీ ఆఫీసరుగా కలక్టరును ఎపాయింటు చేయడం జరిగింది, అతను ఎంక్వయిరీ చేయడం జరిగింది. ప్రాసిక్యూషను పెట్టారు, చార్జిషీటు దాఖలు చేశారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :-ఇంకా ఆఫీసర్లు చాలామంది ఇన్వాల్వ అయివున్నారు. వారి పేర్లు చెప్పండి.

శ్రీ యం. వి. కృష్ణారావు :—ఇప్పుడు వున్నంతవరకు ఎంక్వయిరీ జరిగింది చెప్పాను. ఫర్దర్‌గా ఆఫీసర్లు వున్నట్లు ఎంక్వయిరీలో లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఆమెకు తక్కువ డబ్బు వచ్చిందనే కంప్లైయింటుమీద తీగెను కదిపితే డొంక అంతా కదిలింది. ఇందులో ఆఫీసర్లు ఎవరెవరు వున్నారో తెలుసుకున్నారా ? నాన్ అఫిషియల్స్ ఎవరెవరు వున్నారు ? 6 లక్షల కొరకు అఫిషియల్స్ నాన్ అఫిషియల్స్ కన్‌స్పరసీ చేశారు. ఎవరెవరు ఎంత డబ్బు తీసుకున్నట్లు రుజువు అయింది?

శ్రీ యం. వి. కృష్ణారావు :—డబ్బు ఎవరెవరు తీసుకున్నది రుజువుకాలేదు. ఆఫీసర్లు చేసిన యిరెగ్యులారిటీస్ మీద ఎంక్వయిరీ చేయడం జరిగింది. డబ్బు తీసుకున్నట్లు రుజువు కనబడడం లేదు.

**Sri Syed Hasan (Charminar)** :—The very fact that Government was interested only in adopting some routine procedural matter shows that the Government was not interested in the recovery of the money; otherwise, the routine procedure was they should have been arrested and the recovery of money should have been made.

శ్రీ యం. వి. కృష్ణారావు :-దీనిలో రెండు ఎంక్వయిరీలు జరిగినవి. ఒకటి డిపార్టుమెంటల్‌గా, రెండవది పోలీసువారు చేసింది. యిన్వెస్టిగేషన్ జరిగింది.

డబ్బు ఎవరు తీసుకున్నట్లు రుజువు కాలేదు. వారు చేసిన తప్పుల మీద ప్రాసీడు అవుతున్నాము.

శ్రీ సి. వి. కె. రావు :—తప్పులు డబ్బు విషయములో నేగదా, యిన్వెస్టిగేషన్‌లో ఎక్కువ లోతుకు పోయి ప్రయత్నము చేయలేదు పైపైన వ్యవహారము చేస్తే, అక్రమాలు జరిగినవి. కొంచము లోతుగా ఎందుకు వెళ్లరు ?

శ్రీ యం. వి. కృష్ణారావు :—పైపైన చేయలేదు. చాలా లోతు లోతుగా వెళ్ళి చేయడం జరిగింది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—రజతులకు 11 వేలు ముట్టిందని అర్జి వచ్చింది. మిగతా డబ్బును కనసరండు ఆఫీసర్సు తిని వేశారని వేరే చెప్పనక్కర లేదు. అది కనబడుతున్నది. ఎవరి దగ్గర రికవరీ చేయాలనే సమస్య లేదు. దానికి సంబంధించి రికార్డ్సు సృష్టించి 11 వేలు యిచ్చినటువంటి వారి నుండి రికవరీ చేయాలి. అట్లా ఎందుకు చేయరు ?

శ్రీ జె. వెంగళరావు :—కోర్టులో చార్జి షీటు ఫైలు అయింది. దానిని కోర్టు డిసైడు చేస్తుంది. అంతలోనే ప్రభుత్వము ఏమి చేస్తుంది ?

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—అధ్యక్షా, డబ్బు అఫిషియల్స్ తీసుకున్నారనే అనుమానం చెబుతున్నారు. డబ్బు ఎవరెవరు తీసుకున్నారని కంప్లెయింటు చేయడం జరిగింది ? ఎవరెవరిమీద కంప్లెయింటు వచ్చింది ? అఫిషియల్స్ నాన్ అఫిషియల్స్ ఎవరో చెప్పాలి.

శ్రీ యం. వి. కృష్ణారావు :—ఒకరు యిచ్చినటువంటి కంప్లెయింటువల్ల ఆమెకు 11 వేలు ముట్టినట్లు తెలుస్తున్నది. ప్రాసిక్యూషన్ చేయబడినవారి పేర్లు చెప్పాను

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—ఆ డబ్బు ఎవరెవరికి చెందింది అని కంప్లెయింటు వచ్చింది ?

శ్రీ యం. వి. కృష్ణారావు :—11 వేలు ముట్టింది అన్నారు, మిగతా డబ్బు తినివేశారని దానిలో వుంది, పేర్లు అంటే యిరెగ్యులారిటి కమిట్ చేసినవారి పేర్లు వచ్చినవి.

Sri A.Sriramulu :-We are getting confused with this long reply. There are two points - one is departmental enquiry in regard to irregularities committed; second is prosecution. To launch a prosecution some body should be conducted investigation and in the course of investigation what is the material that has become available and what is the charge that is going to be levelled is prosecution is to be launched.

శ్రీ యం. వి. కృష్ణారావు:—డిపార్టుమెంటల్ చార్జిషీటు మాత్రం మా వద్ద ఉంది. చదవమంటే చదువుతాను. ప్రాసిక్యూషను చార్జిషీటు కోర్టులో ఉంది.

Sri A. Sriramulu :— Now it has become very clear; that is not even entrusted to the Crime Branch.

Mr. Speaker :— I think he referred that.

Sri A. Sriramulu :— He says there is no prosecution at all; it is departmental enquiry.

శ్రీ యం. వి. కృష్ణారావు :— మా దగ్గర డిపార్టుమెంటు చార్జిషీటు మాత్రం ఉన్నదని చెప్పాను.

Sri A. Sriramulu ;— I only want to know the charges levelled by the prosecution side because the Crime Branch investigated into the matter. Has it been able to secure material with regard to the money that has been swindled?

శ్రీ యం వి కృష్ణారావు.— ఆ చార్జిషీటు మా దగ్గరలేదు. కోర్టులో ఉంది. మా దగ్గర డిపార్టుమెంటల్ చార్జిషీటు మాత్రం ఉంది

Sri Syed. Hasan :— There were two actions possible for the Government - one, departmental and the other legal. If there was a complaint it would have been appropriate to take departmental action immediately. The complaint was there that he has taken Rs. 6 lakhs; the correct procedure was to hand over the concerned person to police for investigation and recover. This deliberate delay of official enquiry had hampered judicial action.

శ్రీ యం. వి. కృష్ణారావు :— డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ చేయడం అయింది సస్పెన్డు చేయడానికి ట్రయలు జరుగుతోంది. ప్రాసిక్యూషను సైడు చార్జిషీటు కోర్టులో ఉంది. ఇందులో డిలే ఏమీ లేదు. ఆ ప్రక్కనుంచి యీ ప్రక్కనుంచికూడా ట్రయలు చేస్తున్నారు.

శ్రీ సి వి కె. రావు :— డిపార్టుమెంటల్ చార్జిషీటు చేసిన తరువాత కోర్టుకు వెళ్లారు కోర్టును చేయమంటున్నారా ? The Government is the complainant. ఇందులో కుంభకోణం ఉన్నట్లుగా ఉంది ఏమి చర్య తీసుకుంటారు ?

శ్రీ యం. వి. కృష్ణారావు :— కోర్టులో ప్రాసిక్యూషను చేస్తున్నారు.

శ్రీ యన్. వెంకటరత్నం :— ప్రాసిక్యూషనులో రుజువు అయితే ఒకటి రెండు సంవత్సరాలు పడుతుంది. ఆ డబ్బు ఎవరినుంచి రికవరు చేస్తారు ?

శ్రీ జె. వెంగళరావు :— వారు లాయరుగారు. ఏమి చేయమంటారో చెప్పమనండి

శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ప్రభుత్వానికి అర్థం అయింది క్రిమినల్ ప్రాసిక్యూషన్ లాంచ్ చేసారు ఆమె పేరుతో అఫిషియల్సు వాన్ అఫిషియల్సు కాజేశారు. ఆమెకు సెంటు భూమికూడా ఆస్థి లేదు. ఇప్పుడు కోర్టు నిర్ణయం ప్రకారంగా ఆమె ప్రొటెక్టెడ్ టెనెంట్ కాదంటే రికవరి ఎలాగ చేస్తారు ?

శ్రీ యం. వి. కృష్ణారావు :—కోర్టు డిసిషను రావాలండి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, ప్రశ్నల విషయంలో ఒక మాట చెపుతానండి మేము ప్రశ్నలు పంపిస్తాము. తమరు డిపార్టుమెంటుకు ఆ ప్రశ్నలు పంపిస్తారు. ఒక స్టిప్యులేటెడ్ టైములో ప్రశ్నల జవాబులు రావడంలేదు. డిపార్టుమెంటునుండి ఆన్సర్సు తెప్పించాలి. ఒక డితే నా ప్రశ్న విషయములో జరిగింది.

Mr. Speaker :—I will go into the matter.

(Short Notice Questions and Answers)

Strike by Rickshawmen of Kakinada

769.A -

S. N. Q. 4795-K.—Sri C. V. K. Rao :—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that 2000 rickshawmen of Kakinada were on strike for four days from 3-7-1974 ;

(b) whether it is also a fact that there is an agreement of daily rickshaw rent of Rs. 2-05 p. only made by the authority under Hackney Carriages Act ;

(c) whether recent imposition of Rs. 2-65 p. per day by the authority under the garb of an agreement is not exhorbitant in view of the agreement of Rs. 2-05 p. per day ; and

(d) if so, whether Government would take steps to restore the old rate of Rs. 2-05 only ?

A.—

(a) About 2000 rickshawmen were on strike from 4th to 7th July, 1974, but not from 3-7-1974.

(b) No, Sir. No agreement was evolved by the Commissioner of Hackney Carriages under the Act.

(c) The Commissioner of Hackney Carriages was not a party to the agreement.

(d) Does not arise, as it was a rate mutually agreed to by both sides after negotiation between themselves

శ్రీ సి. వి. కె. రావు :—రిక్షా లాగేవారు చాల పేదవారు. మనం పేదలకు సంస్కరణలు చేస్తున్నాము. కాని వీరి విషయంలో మాత్రం సంస్కరణలు ఏమీ అమలుకావడంలేదు. కాకినాడలో సమ్మెజరిగింది అంటె డెయిలిరేటు ఎక్కువగా ఉందని. డి. యస్. పి. లైసెన్సు ఇవ్వడానికి హాక్ని కారెజెస్ ఆక్టుక్రింద అథారటీవుంది. నేను ఈ విషయంలో డి. యస్. పి. తో మాట్లాడినాను రూ. 2.05 లకు అగ్రిమెంటు చేశారు. హాక్ని కారెజెస్ ఆక్టుక్రింద ఆ రేటు అమలులో ఉండాలి. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఒకసారి ఇన్వెస్టుగేట్ చేసి ఈ రు. 2.05 లు అమలులో ఉండేటట్లుగా చూస్తారా ? ఈ విషయం పేపర్ లో కూడ వచ్చింది. డి యస్. పి., ఆర్. డి. ఒ. కలిసి

అగ్రిమెంట్ ఈసమ్మె జరిగినందువలన ఫోర్స్‌చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు మాకు వాగ్దానముచేయాలి ఆరేటు అమలుగురించి

శ్రీ జె వెంగళరావు :—కాకినాడలో రిక్షా ఓనర్స్ పుల్లర్స్ రు. 2.05 పైసలకు అగ్రిమెంటు చేసుకున్నారు. ఇప్పుడు రిక్షా ఓనర్స్ ఎక్కువ కావాలని అన్నారు. ఇదివరకు రు. 3.00 లు కలెక్టుచేస్తున్నారు. ఆ మూడురూపాయలు ఇవ్వాలని అన్నారు, హాక్‌ని కారెజెస్ ఆక్టుక్రింద కమషనురు రేటు ఫిక్సు చేయవచ్చు. మూడు రూపాయలు కలక్టుచేశారు. రిక్షా పుల్లర్స్ రేటు ఎక్కువగా ఉందని సమ్మెచేశారు ఆర్. డి. ఒ. రిక్షా ఓనర్స్ రిక్షా పుల్లర్స్‌తో సమావేశము ఏర్పాటుచేసి రు. 2.05 లకు అగ్రిమెంట్ చేశారు.

శ్రీ సి వి. కె. రావు :—హాక్‌ని కారెజెస్ ఆక్టుక్రింద ఒక అగ్రిమెంట్ అయితే ఆ రేటు అమలుచేయాలి నాకు ఈ విషయంలో అనుభవంఉంది. మంత్రిగారికి రాంగ్ ఇన్‌ఫర్మేషన్ వెళ్ళింది. హాక్‌ని కారెజెస్ ఆక్టుక్రింద రూలు ఉంది. రు. 2.05 లకు అగ్రిమెంట్ అయినారు. అది అమలుచేయాలి. ఎక్కువ కలెక్టుచేయడానికి వీలులేదు. డి యస్. పి. కూడా వారితో లాలూచి అయినట్లుగాఉంది. కనుక హాక్‌ని కారెజెస్ ఆక్టుక్రింద ప్రొవిజను ఉంటె అమలుచేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—ప్రొవిజనుఉంటె చేస్తారు. డి. యస్. పి. ఆర్. డి. ఒ. అక్కడ ఉన్నారు. కాని వారికి ఫోర్స్ చేయడానికి వీలులేదు.

Mr, Speaker :—Questions are over.

## CONDOLENCE MOTION

*re* : DEMISE OF SRI J. THIPPE SWAMY, M. L. A.

Mr. Speaker :—I am sorry to inform the House about the death of one of our hon. Members, Mr. Thippe Swamy from Anantapur district. I therefore ask the Chief Minister to move the Condolence Resolution.

Sri J. Vengal Rao .—Sir, I beg to move :

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri J. Thippe Swamy, Member of the Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker :—Motion moved.

శ్రీ జె. వెంగళరావు :— అధ్యక్షా, మన శాసన సభ్యులుగా ఉన్న శ్రీ జె. తిప్పెస్వామిగారు నిన్న ఉదయం పది గంటలకు వారి స్వగ్రామమైన గొల్లపల్లిలో అనంతపురం జిల్లా గొల్లపల్లిలో పరమపదించారు. శ్రీ తిప్పెస్వామి గారు గత శాసన సభలో కూడా సభ్యులుగా ఉన్నారు. వారు అనంతపురం జిల్లాలో పంచాయితి సమితి అధ్యక్షులుగాను, పంచాయితీ అధ్యక్షులుగాను

యింకా అనేక హోదాలలో ప్రజా సేవ చేశారు. చాలా కాలంగా యం. యల్. ఎ. గా ఉన్నారు. రాయదుర్గు నుంచి శాసన సభకు ఎన్నికైనారు. వారు కొంత కాలంగా అస్వస్థులుగా ఉన్నారు వారి ఆరోగ్యం బాగుండక పోయినప్పటికి కౌన్సిలు ఎన్నికలకు వచ్చి ఓటు చేశారు. ఆసుపత్రిలో ఉండి చికిత్సపొంది ఆరోగ్యం కుదుటపడిందని తిరిగి వారి స్వగ్రామం వెళ్లారు. అక్కడ అకస్మాత్తుగా హృద్రోగంవలన పరమపదించారు. చాలా విషాదకరమైన
10.00 a.m. విషయం. వారు హౌసులో ఉన్నట్టు ఉండేది కాదు. చాలా నెమ్మదిగా ఉండే వారు. వారు వెనుకబడిన వర్గాలనుంచి వారి స్వయం కృషితో పైకి వచ్చిన వారు వారి అకాలమరణం చాలా విచారకరమని మనవి చేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తమద్వారా తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి శ్రీకృష్ణ :— అధ్యక్షా, తిప్పెయ్యస్వామిగారు అనంతపూర్ జిల్లా శాసన సభ్యులు. ఈ వేళ ఉదయం నిద్రలేచేప్పటికి వారు చనిపోయారన్న వార్త అందినది. వారు చాలా నిదానస్తులు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఒక బ్యాక్‌వర్డు కమ్యూనిటీనుంచి వచ్చి పంచాయతీ అధ్యక్షులుగా, పంచాయతీ సమితి అధ్యక్షులుగా పని చేసి రెండుసార్లు మన శాసన సభకు ఎన్నికై అక్కడి ప్రజలయొక్క విశ్వాసాన్ని పొందినవారు. యిప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పినటువంటి విషయాలతో నేను ఏకీభవిస్తూ వారి తీర్మానాన్ని బలపరుస్తూ వారి మరణానికి సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అధ్యక్షా, తిప్పెయ్యస్వామిగారు సమితి అధ్యక్షులుగా, శాసన సభ్యులుగా స్థానిక ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసిన వ్యక్తి. వారి వివాహము అయిన కొద్ది కాలానికి వారి భార్య మరణించడం జరిగింది తరువాత వివాహము చేసుకోలేదు. ఆయనకు బిడ్డలు లేరు. ఒక చెల్లెలు మాత్రమే ఉన్నది. వారు మంచి వర్కరుగా పని చేసారు. తన కాలాన్ని అంతా ప్రజా సేవకు అంకితం చేసిన వ్యక్తి. ఆ వ్యక్తి మరణించడం స్థానికి ప్రజలకు అయితేనేమి, శాసన సభకు అయితేనేమి లోటైన విషయం. వారి మరణానికి సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతి అందజేస్తున్నాను.

శ్రీ కె. రంగదాసు :—అధ్యక్షా, మన సహచరుడు తిప్పెయ్యస్వామిగారు అకాల మృత్యువు వాత బడినందుకు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సానుభూతి తీర్మానాన్ని నా పక్షాన, నా గ్రూపు పక్షాన బలపరుస్తూ వారి ఆత్మకు శాంతి కలుగజేయుగాక అని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా హృదయ పూర్వక సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుటుంటున్నాను.

Sri A. Sreeramulu :—I am very much grieved to know the sad and sudden demise of one of our colleagues, Mr. Thippeswamy. I fully share the feelings and sentiments expressed by the Leader of the House and support the Resolution on behalf of myself and my group.

We convey our condolences to the bereaved family. I also suggest that the House may be adjourned as soon as we adopt this resolution because he is a sitting member and it will be in the fitness of things that we pass the resolution and adjourn the House.

سری سلطان صلاح الدین اویسی ( یاقوت پورہ ) - مسٹر اسپیکر سر - ایوان میں جو قرارواد تعزیت ہمارے ساتھی ممبر کے انتقال پر پیش کیگئی ہے میری پارٹی اسکی پوری پوری تائید کرتی ہے اور دکھ کا اظہار کرتی ہے کہ ہم ایک اچھے ساتھی سے محروم ہوگئے -

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి తీర్మానాన్ని బలపరుస్తున్నాను. శ్రీ తిప్పయస్వామిగారి మరణ వార్త చాలా విచాకరమైన విషయం. నేను ముఖ్యమంత్రిగారి రూములో ఉన్నప్పుడు ఆయన ఓటు వేయడానికి వచ్చారు. మరునాడు కూడా ఈ హౌసులో చూసినట్లు జ్ఞాపకం. వారు మరణించిన సందర్భంగా హౌసును అడ్జెరన్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. నా పక్షంనుంచి, నా పార్టీ పక్షంనుంచి వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, మన శాసనసభలోని సహచరులు శ్రీ తిప్పయ్యస్వామిగారి అకాల మరణానికి సభానాయకులు శ్రీ వెంగళరావుగారు ప్రవేశపెట్టినటువంటి సానుభూతి తీర్మానంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఈ సందర్భంలో నా హృదయపూర్వకమైన విచారాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని ప్రకటిస్తున్నాను.

శ్రీ బి. బసప్ప :—అధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి తీర్మానాన్ని హృదయపూర్వకంగా ఆమోదిస్తున్నాను. శ్రీ తిప్పయ్యస్వామిగారు నా ప్రక్క నియోజకవర్గంవారు. వారు చాలా మంచి స్నేహపరులు. ఆయన యాక్టివ్‌గా ఇక్కడ పాల్గొనకపోయినా నియోజకవర్గంలోని ప్రజలను తీర్చి దిద్దేవారు. ఆయన వెనుకబడిన తరగతులనుంచి స్వయం కృషితో పైకి వచ్చిన వారు. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి కాలంలో జరిగిన ఎన్నికలలో ఇండిపెండెంటుగా పోటీ చేసి గెలిచినారు. తరువాత కాంగ్రెసులో చేర్చుకోబడ్డారు. పోయినసారి కాంగ్రెసు టికెట్టుతో అఖండ విజయంతో నెగ్గారు. రాయదుర్గం పంచాయతీ సమితి అధ్యక్షులుగా ఉండి ఎంతో సేవ చేసారు. ఆయన విపరీతమైన కంటెస్టులో నెగ్గి వచ్చారు. ఆయనతో నేను ఈ మధ్యన మాట్లాడినాను. ఆయన కొంచెము ఆయాసంగా ఉన్నారప్పుడు. అప్పుడు రెస్టు తీసుకోమని చెప్పాను. ఆయన దివంగతులు అయినందుకు చాలా బాధగా ఉన్నది. ఈ సందర్భంలో ఈ హౌసును అడ్జెరన్ చేయాలని మనవిచేస్తున్నాను. వారి ఆత్మకు భగవంతుడు శాంతి

కలుగజేయుగాక అని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా తరఫున, నా నియోజకవర్గ ప్రజల తరఫున సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ జి. సోమశేఖర్ (హిందూపురం) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సానుభూతి తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. శ్రీ తిప్పయ్యస్వామిగారు నిన్నటి రోజు ఉదయం 10 గంటలకు అకస్మాత్తుగా మరణించారు ఆయన రాయదుర్గ్ శాసనసభ్యులు మా జిల్లాకు చెందినవాడు. వారి మరణ వార్త విన్న వెంటనే చాలా విచారం కలిగింది. నేను ఆయన వెంట 4 రోజులు ఉండి ఆయన ఆరోగ్యం గురించి డాక్టరుకు చూపించాను. డాక్టరు కూడా రెస్టు తీసుకోమని సలహా ఇచ్చారు. తరువాత వారు ఊరుకు వెళ్ళడం, వెళ్ళిన తరువాత ఈ వార్త వినడం చాలా విచారకరంగా ఉన్నది. 1964 లో రాయదుర్గ్ సమితి ప్రెసిడెంటుగా ఎన్నిక అయినాడు. 1967 లో ఇండిపెండెంటుగా శాసన సభకు ఎన్నిక అయినాడు. 1972 లో కాంగ్రెసు శాసనసభ్యుడుగా ఎన్నిక అయినాడు. వీరు సంజీవయ్యగారికి ముఖ్య స్నేహితులు. సంజీవయ్యగారు రాయదుర్గ్ కాంగ్రెసు టిక్కెట్టు తిప్పయ్యస్వామిగారికి తప్ప ఇంకొకరికి ఇచ్చేది లేదని కూడా చెప్పారు అది చాలా సంతోషమైన వార్త అతను అసెంబ్లీలో ఎక్కువ పాల్గొనక పోయినప్పటికినీ తన నియోజకవర్గము ప్రజ

10-10 a.m. లకు చాలా సానుభూతితో కార్యక్రమాలను నిర్వహించేవాడు ఆయన రాయ దుర్గమునకు ఒక నీటి పథకము చాలా పట్టుదలతో ఇటీవలనే శాంక్షన్ కూడ చేయించాడు. అది ఆయన ఆఖరు కోరిక అనుకొన్నటువంటి ఆ విషయంలో ముఖ్యమంత్రి గారు కూడ చాల సహాయము చేశారు. ఆయన తన నియోజకవర్గ ములో చాలా నీతిగా, బీద ప్రజలపట్ల చాలా దయగా ఆ జిల్లాలో అంతటా అందరితోను చాలా మంచిగా మెలిగేవారు. వారు నాకంటే పెద్దవారు. అతను పెద్దగా చదువుకోకపోయినప్పటికిని, మంచి సలహాలు ఇచ్చేటటువంటి వారు. అటువంటి పెద్దవాడు, స్నేహితుడు చనిపోవడం చాల విచారకరము గాను, చాలా బాధగాను ఉన్నది. వారియొక్క కుటుంబమునకు నా సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ వారి గౌరవార్థము ఈ రోజు ఈ సభను వాయిదా వేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి (కళ్యాణదుర్గం) :—అధ్యక్షా, సభానాయకులు, ముఖ్యమంత్రి గారు, ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానమును బలపరుస్తూ కొన్ని విషయాలు విచారముగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా, అధ్యక్షా, ఆయన చాలా నిరాడంబర వ్యక్తి ; నిష్కల్మషమైన హృదయుడు. మా కళ్యాణదుర్గము ప్రక్కన ఉన్నటువంటిదే ఆయన నియోజకవర్గము. ఆయనకు ఎక్కువ చదువు లేకపోయినా ఆయన తరచుగా నా సాధకబాధకాల విషయాలలోను, ప్రతి విష యంలోను ముఖ్యమైనటువంటి కార్యకర్తలతో విచారించి క్షుణ్ణంగా నా జిల్లా ప్రాబ్లమ్సు సాల్వ్ చేసే దాంట్లో బాధ్యతతో క్షుణ్ణంగా, దీర్ఘంగా ఆలోచనచేసి వెనువెంటనే నాకు మనవి చేసేవాడు. మొన్న 12 వ తారీఖున, ఆయన ఊరికి

పోయేటప్పుడు, అనంతపురము జిల్లా విషయాలు క్షుణ్ణంగా చర్చించాలి ముఖ్యమంత్రిగారి దగ్గర, ముందుగానే నా నియోజకవర్గము విషయాలన్నీ కూడ మీకు మనవి చేస్తున్నాను ఆ ప్రాబ్లమ్సు అన్నీ కూడ సాల్వ్ చేయడానికి మీకు సహకరించాలి అని ఆయన నా దగ్గర వాగ్దానము తీసుకొనిపోయారు. అప్పుడు నేను చెప్పాను—ముఖ్యమంత్రి గారు తప్పకుండా మీకు అన్ని విధాలా సహకరిస్తారు, మీరు ఎలాంటి సంకోచము లేకుండా కావలసిన రెస్టు తీసుకొని వెంటనే తిరిగి రావాలని చెప్పాను, ఆయన పోయేటప్పుడు. ఆయన ఊరికి పోయేటప్పుడు కూడ చాలా వ్యసనముతో పోయాడు. నాకు కూడ వ్యసనము కలిగింది. నేను మళ్ళీ వస్తానో లేదో అని కూడ ఆయన చెప్పాడు. ఆయన పెద్దవాడైనా కూడ ఎంతో చిన్న వాళ్ళతో కూడ చాలా గౌరవముగలిగి ఉండే వారు. అందరితోను ఎంతో వినయముగా గౌరవముగా మెలిగేవారు. ఏమాత్రము కల్మషములేనటువంటి సహృదయుడు. అందరికీ సహకరించి వారి అభిమానాన్ని చూరగొనాలి అనేటటువంటి ఆకాంక్షతో మెలిగేటటువంటి మనిషి. రాయదుర్గము గొప్ప రాజకీయ వేత్తలతో రాజిల్లుతున్నటువంటి ప్రదేశము. ఆర్థికంగా బ్రహ్మాండమైన మనుష్యులు ఉన్నటువంటి ప్రదేశము. అటువంటి ప్రదేశములో కూడ ఆయన నిరాడంబరముతో, విశ్వాసముతో అందరియొక్క అభిమానాన్ని చూరగొని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలవడం జరిగింది. మొన్న కె. బి. నరసప్పగారితో కూడ వెళ్లాను ఆ నియోజకవర్గ గ్రామాలకు. ఆయన ఆశయములు ఎంత ఉత్తమమైనటువంటివంటే, ప్రజలందరు కూడ ప్రభుత్వము ఇచ్చేటటువంటి సహాకారాన్ని అందుకోవాలి, దానికి ప్రతి వ్యక్తి బాధ్యత కలిగి సహకరించాల, అక్రమపరులు, అన్యాయపరులు. అనే వాళ్ళను కూడ మంచివాళ్లుగా చేయాలి అనేటటువంటి ఆశయాలు ఆయన అప్పుడప్పుడు తెలియజేస్తూ ఉండేవారు. మొన్న పోయేటప్పుడు ఒక మాట ఆయన చెప్పారు. ఒక పవరు, వాటర్ సప్లయి ఈ రెండూ నా కాలములో చేసి పోవాలి, దీనికి గాను నన్ను ముఖ్యమంత్రి గారికి పవర్ మినిస్టరు గారికి ఇంట్రడ్యూస్ చేసి వారి ద్వారా ఈ రెండింటికి తగిన సహాయము ఇప్పించవలెనని, నా నియోజక వర్గములో ఈ రెండు పనులు చేసి పోవాలని ఆ మాట నాతో చెప్పి పోయారు. నేను అప్పుడు చెప్పాను, ఆ రకంగా తప్పనిసరిగా చేయించడానికి సిద్ధంగా ఉంటాను మీరు పోయిరాండి అని చెప్పాను. కాబట్టి ముఖ్యమంత్రిగారు, పవర్ మినిష్టరుగారు ప్రజలకొరకు ఆ వ్యక్తి ఆశించినటువంటి ఆ కోరికలను తప్పక నెరవేర్చాలని, అందులో వెనుకంజ వేయకూడదని నేను వారికి మనవిజేస్తున్నాను. నిజంగా అటువంటి మహత్తరమైనటువంటి పెద్దమనిషి, ఉత్తముడు, మా మీద చాలా అభిమానము కలిగి ఉన్నటువంటి వ్యక్తి ఈనాడు మనకందరికి లేకుండా మరుగునపడిపోయినాడంటే చాలా విచారించవలసిన విషయము. దేవుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చుగాక యని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబానికి సానుభూతి తెలుపుతూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానమును బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. వెంకట రెడ్డి (నెల్లూరు):— అధ్యక్షా, సభా నాయకులు ప్రవేశ పెట్టినవంటి ఈ తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. అందరు చెప్పినట్లుగా కీర్తి శేషులు తిప్పేస్వామిగారు చాలా నిరాడంబరులు. ఇటీవల, 30 వ తేది ఒక మెమొరాండములో సంతకముకొరకు వెళ్లినప్పుడు ఆయన చాలా ఆయాసంగా కనపడ్డాడు. ఎట్లుందని అడిగితే అట్లే ఉందని ఆయన చెప్పడం జరిగింది. కాని వారు ఇంత త్వరగా మరణిస్తారని అనుకోలేదు. ఆయన పెద్దగా చదువుకోక యినా, ప్రజల సమస్యలను బాగా అవగాహన చేసుకొని చక్కగా పరిష్కరించేవారు. వారు గొల్లపలి సర్‌పంచ్‌గా, సమితి ప్రెసిడెంటుగా, రెండు సార్లు శాసనసభ్యులుగా ఉండి వారి తాలూకాకు, జిల్లాకు కూడ బాగా పనిచేసి నటువంటి వారు. నేను లాయరుగా ఉండే సమయంలో కూడ నా దగ్గరకు 2,3 సార్లు వారి గ్రామ సమస్యల విషయంలో వచ్చారు. వారి అకాల మరణానికి అందరు చాలా బాధపడవలసియున్నది. వారి అకాల మరణానికి సభా నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానములు బలపరుస్తూ వారి ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థిస్తూ నా ప్రగాఢ సంతాపాన్ని వారు కుటుంబమునకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. వీరప్ప (నల్లమడ):— అధ్యక్షా, మా జిల్లా, రాయదుర్గమునకు చెందిన తిప్పేస్వామి ఆకస్మికముగా మరణించినారను హృదయవిదారకమైన వార్త విని చాలా దుఃఖించినాము ఆయన పెద్ద విద్యావంతుడు కాకపోయినా ప్రజల సన్నిహితాన్ని పొందినటువంటిమనిషి. ఆయన 60సంవత్సరములో ఇండిపెండెంటుగా నిలిచి గెలిచినటువంటివాడు, అతి బలవంతులు ఉన్నటువంటి చోట చాలా బలహీన వర్గానికి చెందినటువంటివారు ఒక సమితి ప్రెసిడెంటుగా మా జిల్లాలో రావడం చాలా విశేషము. అతను తప్ప బ్యాక్‌వర్డు క్లాసస్‌కు చెందిన మరెవరు గాని సమితి ప్రెసిడెంటుగా ఎప్పుడు కూడ కాలేదు అటువంటి ప్రజా మన్నలను పొందినటువంటి వ్యక్తి అతను, అంతే కాకుండా జిల్లాలో ఏ సమస్యలు గాని, విరుద్ధ భావాలు గాని లేనటువంటి మనిషి. అందరితో సహకరించి అందరి మన్నలను పొందినటువంటి మనిషి. జిల్లా రాజకీయాలలో చాలా ప్రముఖ పాత్ర వహించినటువంటి మనిషి. తన సంసారాన్ని కూడ పట్టించుకోకుండా ఈ రాజకీయాలకు, ప్రజా సేవకు అంకితము చేసుకొన్నటువంటి వ్యక్తి అతను. తన భార్య చనిపోయిన తరువాత కూడ, సంతానము లేకపోయినప్పటికి, మరల సంసార వాంఛ అనేది లేకుండా, ఎప్పుడూ ప్రజా సేవకు అంకితము అయినటువంటి పెద్ద మనిషి. అటువంటి పెద్ద మనిషి పోయినందుకు మా జిల్లాకు చాలా కొరతగా భావిస్తున్నాము. అటువంటి సహృదయుడు ఈ నాడు మన అసెంబ్లీలో లేకుండా పోవడం చాలా విచారకర మని. తెలియజేస్తూ ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ వారి ఆత్మ శాంతికి భగవంతుని ప్రార్థిస్తూ, నా సంతాపమును వారి కుటుంబానికి తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

* Sri M. Yellappa (Madakasira) —It is with deep sense of sorrow I associate myself with the sentiments and feelings expressed by our Hon'ble Chief Minister. In this connection, I wish to say certain things. I have been a very close friend of late Mr. Tippeswamy's family. It was in the year 1947, that he got married and I had attended to his marriage. He has been a very kind gentleman and he was working as Samithi President untill 1967. He was very popular and was discharging has duties with high sense of integrity and justice to the public. He became very popular when he was working as Samithi President. It was in the year 1957 he resigned from the post of Samithi President and stood for the election and got through the election. It is a serious loss to the backward communities in general and for Boya Community in particular. Unfortunately, he lost his wife some years back without any children. Inspite of this domestic mis-fortune, he was serving the public to a great extent. 10-20 a.m.

With deep sense of sorrow, I convey my condolences to the bereaved family. He has only one sister now living. His brother-in law is an Asst. Conservator of Forests in Karnataka State. I convey my condolences to the bereaved family Members and pray that his soul may rest in peace in Heaven.

శ్రీ సి. నారాయణ రెడ్డి (కదిరి) :—అధ్యక్షా, తిప్పెస్వామి వెనుకబడిన తరగతులకు చెందిన వారు, వారు ఒక తూరి సమితి ప్రెసిడెంట్‌గా, ఒక తూరి ఎం. ఎల్. ఏగా, మళ్లీ రెండవతూరి ఎం. ఎల్. ఏగా గెలిచారంటే — వారు వెనుకబడిన తరగతులకు చెందిన వారైనా, వారికి ఉన్న బలం ఏమిటో మనకు అర్థం అవుతుంది. వారు సహృదయులు, నిరాడంబరులు. వారు తమ నియోజక వర్గములో వెనుక బడిన తరగతుల వారికి చాలా సేవ చేశారు. ఆ నియోజక వర్గంలో తిప్పెస్వామిగారు లేని లోటు చాలా ఎక్కువగా ఉంటుంది. వాల్మీకి కమ్యూనిటీ వారికి చాలా బాధగా ఉంది. అందరికి చాలా బాధగా ఉంది. వారు చాలా సేవ చేసినారు. వారు నాకు చాలా కాలంగా తెలుసు. వారు చాలా మంచివారు. అటువంటివారు పోవటం తీరని లోటుగా ఉంది. వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. వి చౌదరి (ధర్మవరం) :—అధ్యక్ష మహాశయా, మా సహచరుడు, మా జిల్లాకు చెందిన వారు రాయదుర్గ్ నియోజకవర్గానికి చెందిన వారు శ్రీ తిప్పెస్వామిగారు వారు అక్కడి ప్రజల అభిమానాన్ని చూరగొని రెండుతూరులు మన శాసనసభకు ఎన్నికైనటువంటివారు. ఆ ప్రాంతంలో ఆ ప్రజల అభిమానాన్ని చూరగొని ఎన్నుకోబడినటువంటి వారు—వారు వెనుకబడిన కులానికి చెందినవారు. ఈ దినము వారికి ఒక ముదుసలి తల్లితప్ప ఇంకెవరు ఉన్నట్లు లేదు. అక్కడఉన్నత కులాలకు చెందినవారు ప్రాబల్యము కలగినవారు ఉండి కూడ— అక్కడి ప్రజల అభిమానం చూరగొన్నారంటే—అది వారి నిస్వార్థ సేవ అని చెప్పకతప్పదు. వారు యీనాడు మన మధ్య లేకపోవటం చాలా బాధగా ఉంది. సర్వశక్తి వంతుడైన ఆ సర్వేశ్వరుడు వారి ఆత్మకు శాంతి కలుగ జేయాలని కోరుతూ,

వారి ముదుసలి తల్లికి సానుభూతి తెలుపుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను

మిస్టర్ స్పీకర్:-శ్రీ తిప్పేస్వామిగారు నిన్న 10, పదిన్నర ప్రాంతాలలో హఠాత్తుగా గుండెపోటు రావటంవల్ల మరణించారని — యీ విషాదమైన వార్త తెలిసింది. మీరు ఎంత విచారము, దు:ఖము వెలిబుచ్చారో, ఆ విచారము దు:ఖములో నేను కూడ భాగస్వామిగా పాలుపంచుకొంటున్నాను ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షనాయకులు, ఇతర సభ్యులు చెప్పినటువంటి మాటలతో నేను, పూర్తిగా అంగీకరిస్తున్నాను. తిప్పేస్వామిగారు నిరాడంబరులు ఈ వాల్మీకి కులానికి చెందిన వ్యక్తి శాసనసభ్యులుగా ఎన్నుకోబడి రావటం చాలా అరుదు. వారు యీ వాల్మీకి కులానికి చెందినవారు. ఎంతో సేవ చేస్తున్న ఆయన యీనాడు లేకుండా పోవటం మరింత విచారం కలుగజేస్తున్నది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మనం ఆమోదిస్తూ నేనుకూడ వారి ఆత్మకు శాంతి చేకూరాలని దైవాన్ని ప్రార్థిస్తూ వారి ముదుసలి తల్లికి వారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ తీర్మానాన్ని మనం రెండు నిమిషాలు నిలుచుని పాస్ చేద్దాము.

Mr. Speaker: —The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri J. Thippeswami, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted nem con, all the members standing in silence for two minutes.

(Pause)

Mr. Speaker:—As a mark of respect to the departed Member I am adjourning the House and we will re-assemble on Monday at 8-30 a. m.

10-27 a.m. The House then adjourned to meet again at 8-30 a.m. on Monday, the 15th July, 1974.